

గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం పొందిన మెగాస్టార్ చిరంజీవి


Truth of News

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మహ్మద్ షఫీ అహ్మద్



IRS PUBLICATIONS

irspublications12@gmail.com



సోమవారం, 23 సెప్టెంబర్ 2024 | విజయవాడ | సంపుటి: 01 - సంచిక : 100 | పేజీలు : 10 వెల రూ.6.50

Published from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi


## శ్రీవారి బ్రహ్మోత్సవాలకు చంద్రబాబు నాయుడుకు ఆహ్వానం



**తిరుమల-సూర్య వాస్తవం**

తిరుమలలో అక్టోబర్ 4 నుండి 12వ తేదీ వరకు జరిగే శ్రీవారి బ్రహ్మోత్సవాలకు విచ్చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును టీటీడీ ఈవో జె. శ్యామలరావు, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరితో కలిసి ఆహ్వానిం చారు. ఆదివారం ఉదయం ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసానికి వచ్చిన టీటీడీ ఈవో, అదనపు ఈవో ఆయనకు బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక అందించారు. ఈ సందర్భంగా శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకులలో ఒకరైన వేణుగోపాల దీక్షితులు, వేదపండితులు ముఖ్యమంత్రికి వేద ఆశీర్వచనం చేశారు. అనంతరం ఆయనకు శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందించారు.



# శ్రీవారి లడ్డుపై జగడం..!





- బాబు, జగన్ డిష్యూం.. డిష్యూం
- నెయ్యి కొనుగోలులో ఏం జరిగింది?
- ప్రశ్నలు లేవనెత్తుతున్న టెండర్ డాక్యుమెంట్ పత్రాలు
- అయోధ్యలో రామమందిర ప్రాణప్రతిష్టకు 300 కేజీల నెయ్యి సరఫరా
- 300 కిలోల లడ్డూలు జగన్ సర్కార్ పంపిణీ
- సుప్రీంకోర్టులో పిటిషన్

**తిరుపతి-సూర్య వాస్తవం**

తిరుపతి లడ్డూ తయారీలో ఉపయోగించిన నెయ్యిలో జంతువుల కొవ్వు కలిసిందంటూ వచ్చిన ఆరోపణలు రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ఈ వ్యవహారానికి సంబంధించిన కీలకమైన టెండర్ పత్రాలు 'ఇండియా టుడే' పత్రిక చేతికి అందాయి. ఈ పత్రాలు నెయ్యి సేకరణ ప్రక్రియపై పలు ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. 2023 ఆగస్ట్, ఈ ఏడాది జూలై మధ్యకాలంలో టీటీడీ కొనుగోలు చేసిన నెయ్యి పైనే వివాదం నడుస్తోంది. జగన్ పాలన చివరి ఏడాదిపై నన్న మాట! టెండర్ డాక్యుమెంటులోని క్లాజ్ 80 ప్రకారం సరఫరాదారుడు ప్రతి కన్‌సైన్‌మెంటుతో పాటు ఎన్ఏబీఎల్ అక్రెడిటేషన్ కలిగిన, ఎఫ్ఎస్ఎస్ఏఐ అనుమతి పొందిన క్లియరెన్స్ సర్టిఫికెట్‌ను టీటీడీకి అందజేయాల్సి ఉంటుంది. క్లాజ్ 81 ప్రకారం ఆ నెయ్యి నమూనాలను టీటీడీ ల్యాబ్ పరీక్షలకు పంపాలి. కచ్చితమైన నిబంధనలు ఉన్నప్పటికీ నెయ్యిని ఎలా కల్తీ చేశారన్నదే ఇక్కడ ప్రధాన ప్రశ్న. టీటీడీకి సరఫరా చేసిన నెయ్యి నుండి తీసుకున్న నమూనాలలో ఈ కల్తీ ఎందుకు బయటపడలేదన్న ప్రశ్న కూడా తలెత్తుతోంది. ఎందుకంటే అయోధ్య రామ్‌లల్లా ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో

- మిగతా 2లో..



## ఏచూరిని కోల్పోవడం కాంగ్రెస్ పార్టీకీ తీరని లోటు

### - ఏపీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు షర్మిల



**విజయవాడ-సూర్యవాస్తవం**

ఏచూరిని కోల్పోవడం ఒక్క వామపక్షాలకే కాదు.. కాంగ్రెస్ పార్టీకి కూడా తీరని లోటు అని ఏపీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు షర్మిల అన్నారు. ఆదివారం విజయవాడలోని ఎంబివికె భవన్‌లో నిర్వహించిన సీతారాం ఏచూరి సంతాప సభలో ఆమె మాట్లాడుతూ లౌకికవాది, మానవతావాది, మేధావి సీతారాం ఏచూరి అని అన్నారు. పార్లమెంటులో ఆయన చేసిన ప్రసంగాలైనా, వాస్తవాలను డేటాతో సహా ఆయన చేసిన వాదనలైనా మరిచిపోలేమని అన్నారు. ఆయనకు ఉన్నత పార్లమెంటేరియన్ అవార్డు కూడా వచ్చిందన్నారు. ఆయన ఆలోచనలు, ఆయన రాసిన ఆర్టికల్స్ కూడా చదివితే చాలు గుర్తుండిపోయేలా ఉంటాయన్నారు. ఏచూరికి

- మిగతా 2లో..

### పునరావాస కేంద్రంగా

# తిరుమలను మార్చేశారు..!

## ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

**అమరావతి-సూర్య వాస్తవం:**

ప్రపంచవ్యాప్తంగా తిరుమలకు ఎంతో విశిష్టత ఉందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ఇప్పటి వరకూ పాలకులెవ్వరూ తిరుమల పవిత్రత దెబ్బతీసే సాహసం చేయలేదని అన్నారు. ఏపీ సచివాలయంలో ఆదివారం సీఎం చంద్రబాబు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఎందరికో స్ఫూర్తిదాయకమైన పవిత్ర క్షేత్రంలో ఐదేళ్లుగా అపవిత్ర కార్యక్రమాలు చేపట్టారని చంద్రబాబు ఆరోపించారు. రాజకీయ పునరావాస కేంద్రంగా తిరుమలను మార్చారని ధ్వజమెత్తారు. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ఏడు కొండలను 2కొండలు అంటేనే ఎంతో పోరాటం చేశామని అన్నారు. తనకు వ్యక్తిగతంగానూ తిరుమల శ్రీవారంటే చిన్నప్పటి నుంచీ ఎంతో నమ్మకమని తెలిపారు. అలిపిరి ఘటనలో తాను



ప్రాణాలతో బయటపడటం స్వామి వారు చేసిన అద్భుతమే తప్పా, ఆ బ్లాస్ట్‌లో ప్రాణాలతో బయటపడటం అసాధ్యమని చెప్పారు. ఎవరి అకౌంట్లు ఎప్పటికప్పుడు స్వామి వారు సెటిల్ చేస్తారని... ఆయన మహత్యం అది అని సీఎం చంద్రబాబు తెలిపారు. టీటీడీ ప్రసాదం ఒక మంచి వాసనతో ఉంటుందని అన్నారు. తిరుమల వంటలు రుచికరంగా ఉంటాయని చెప్పారు. తిరుమల లడ్డూకు చాలా డిమాండ్ ఉంటుందని వివరించారు. ఒక్కో లడ్డూకు 40 గ్రాముల ఆవునెయ్యి వాడతారని సీఎం చంద్రబాబు అన్నారు. స్వామి వారి ప్రసాదాన్నిఎవరూ కూడా కాపీ చేయడానికి వీలు లేదని చెప్పారు. అలాంటి ప్రత్యేకత ఉండే వేంకటేశ్వర స్వామి దగ్గర వైసీపీ అధికారంలోకి రా గానే

- మిగతా 2లో..

## రూ.8,888 కోట్ల కుంభకోణం

- తెరతీసిన సీఎం
- బావమరిది సృజన్‌రెడ్డికి అక్రమంగా కాంట్రాక్టులు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్





**హైదరాబాద్-సూర్య వాస్తవం**

అమృత్ పథకం టెండర్లలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రూ. 8,888 కోట్ల భారీ అవినీతికి తెరతీశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. శనివారం హైదరాబాద్ లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ తాను బాధ్యతలు నిర్వహిస్తున్న పురపాలక శాఖ కేంద్రంగా ఈ కుంభకోణానికి సీఎం తెరతీశారని అన్నారు. బావమరిది సూదిని సృజన్‌రెడ్డి కంపెనీకి అర్హతలు లేకపోయినా వేల కోట్ల రూపాయల పనులను కట్టబెట్టారని విమర్శించారు. ఇండియన్ హ్యూమ్ పైప్ అనే కంపెనీ యాజమాన్యాన్ని బెదిరించి, ఆ కంపెనీ పేరుతో టెండర్లను కట్టబెట్టారని తెలిపారు. టెండర్ దక్కించుకున్న

- మిగతా 2లో..


సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి


## యూత్ కాంగ్రెస్ నూతన అధ్యక్షుడిగా ఉదయ్ భాను

ఢిల్లీ -సూర్యవాస్తవం: ఇండియన్ యూత్ కాంగ్రెస్ (ఐవైసి)కు నూతన అధ్యక్షుడిగా ఉదయ్ భాను చిబ్‌ను ఆదివారం కాంగ్రెస్ నియమించింది. శ్రీనివాస్ బివి స్థానంలో ఉదయ్ భానును నియమించినట్లు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ప్రకటనను విడుదల చేశారు. చిబ్ ప్రస్తుతం ఐవైసి ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్నారు. జమ్మూ కాశ్మీర్ ప్రదేశ్ యూత్ కాంగ్రెస్ కు మాజీ అధ్యక్షుడుగా ఉన్నారు. పదవీ విరమణ చేసిన అధ్యక్షుడు శ్రీనివాస్ బివి యొక్క సహకారాన్ని పార్టీ అభినందిస్తోందని పేర్కొంది.



## ఏ విచారణకైనా సిద్ధం

### -టీటీడీ మాజీ ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డి

**తిరుపతి-సూర్య వాస్తవం**

శ్రీవారి లడ్డు తయారుకి వాడే నెయ్యి కల్తీపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన ఆరోపణలు, నిరూపించాలని అందుకు ఏ విచారణకైనా సిద్ధమేనని టిటిడి మాజీ చైర్మన్ భూమి కరుణాకర్ రెడ్డి సవాల్ విసిరారు. తిరుపతిలోని నివాసం వద్ద ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి జగన్మోహన్ రెడ్డి హయాంలోనే ఆధ్యాత్మికతను విస్తృతంగా ప్రచారం



చేసేందుకు అనేక కార్యక్రమాలు చేపట్టామని, దేవుడి పవిత్రతను

- మిగతా 2లో..

## ఏచూరిని కోల్పోవడం కాంగ్రెస్ పార్టీకీ తీరని లోటు

(మొదటిపేజీ తరువాయి)

కాంగ్రెస్ పార్టీకి ఉన్న బంధం ఏనాటిదోనన్నారు. 2004 యుపిఎ ఏర్పాటులో ఏచూరి పాత్ర కీలకమన్నారు. ఆ తరువాత కూడా ఆ ప్రభుత్వం నిలబడటానికి ఆయన చేసిన కృషి, మిగతా పార్టీలతో వచ్చిన విబేధాల్లో చర్చలు జరపడంలో ఆయన పాత్ర కీలకమన్నారు. ఇప్పుడున్న ఇండియా బ్లాక్ కు కూడా ఏచూరి ఎంతో కృషి చేశారన్నారు. ఏచూరిని కోల్పోవడం ఒక్క వామపక్షాలకే కాదు.. కాంగ్రెస్ పార్టీకి కూడా తీరని లోటు అని అన్నారు. ఏచూరి మరణవార్త విని రాహుల్ గాంధీ అనిన మాటలను గుర్తు చేసుకున్నారు. " హి ఈజ్ ద ప్రొటెక్టర్, ఆఫ్ ది ఐడియా ఆఫ్ ఇండియన్ " అన్నారు. హి హేజ్ ఎ డీప్ అండర్ స్టాండింగ్ ఆఫ్ అవర్ కంట్రీ అని ఎంతో అద్భుతంగా చెప్పారని అన్నారు. రాజశేఖర రెడ్డికి కూడా ఏచూరి అంటే అపారమైన గౌరవం అని అన్నారు. ఆయన గురించి ఎంతో గొప్పగా చెప్పేవారని అన్నారు. ఆయనను కలిసినప్పుడల్లా ఒక మార్క్ మిగిలిపోయేదన్నారు. మన దేశంలో ప్రజాస్వామ్యం నిలబడాలంటే ఒక లౌకిక ప్రభుత్వం అవసరం అని నమ్మిన వ్యక్తి ఏచూరి అని అన్నారు. బిజెపి మీద ఆయన చేసిన పోరాటం తమకు కూడా ఆదర్శమేనన్నారు. ఈరోజుల్లో వ్యాపారాల కోసం, మనుగడ కోసం, స్వార్థం కోసం పార్టీలు మారుతున్న నేటి కాలంలో ఏచూరి మొదటి నుండి చివరి రోజు వరకు నమ్మిన సిద్ధాంతం కోసం, ప్రజల కోసం, వారి హక్కుల కోసం చేసిన రాజకీయ ప్రస్థానం, ఆయన వ్యక్తిత్వం ఈ తరానికే కాదు.. రాబోయే ఎన్నో తరాలకు ఒక స్ఫూర్తి అని చెప్పారు. విలువలు, మనుషులే ముఖ్యం తప్ప పార్టీలు, పదవులు, పైసలు, పవర్ ముఖ్యం కాదు అని చాటిచెప్పిన మహానేత ఏచూరి అని కొనియాడారు. విశిష్ట వ్యక్తిత్వం గల ఆయనకు కాంగ్రెస్ పార్టీ ఘన నివాళులర్పిస్తుందన్నారు.

## ఏ విచారణకైనా సిద్ధం

(మొదటిపేజీ తరువాయి)

కాపాడేందుకు అనేక చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. ఎస్వీబీసీ తెచ్చింది, దళిత గోవిందం, కళ్యాణమస్తు, ప్రపంచవ్యాప్తంగా శ్రీవారి కల్యాణోత్సవాలు నిర్వహణ, వేద విశ్వవిద్యాలయం ఏర్పాటు, దేశంలోని 75 మంది ప్రముఖ మతాధిపతులు, పీఠాధిపతులతో వేద విజ్ఞాన సదస్సు నాలుగు సార్లు నిర్వహించామని గుర్తు చేశారు. ఇదే చంద్రబాబు నాయుడు తొలిసారి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అతనికి అత్యంత ప్రీతిపాత్రమైన వ్యక్తులు మద్రాస్ కు చెందిన నల్లిని స్టోర్స్ ద్వారా కొండపైన వ్యభిచారం చేయించారని ఆరోపించారు. ఇలాంటి వ్యక్తి తమపై అభాండాలు వేయడం విడ్డూరంగా ఉందన్నారు. తాము తప్పు చేసి ఉంటే రక్తం కక్కుకొని చావాలని, ఆ శిక్ష సోమవారం తమకు వేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. అదే చంద్రబాబు నాయుడు తప్పుడు ఆరోపణలు చేసి ఉంటే ఆయనను భగవంతుడే శిక్షించాలని కోరారు. కల్తీ నెయ్యి ఘటనపై సిబిఐ విచారణ, సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని, ప్రధానమంత్రి దీనిపై స్పందించాలని డిమాండ్ చేశారు.

## రూ.8,888 కోట్ల కుంభకోణం

(మొదటిపేజీ తరువాయి)

కంపెనీతో సృజన్‌రెడ్డి జాయింట్ వెంచర్ పేరుతో డ్రామాకు తెరలేపారని తెలిపారు. రూ.1,137 కోట్ల కాంట్రాక్టు దక్కించుకున్న తర్వాత ఆ కంపెనీ 20 శాతం పని చేస్తుందనీ, రేవంత్ బావమరిది కంపెనీ 80 శాతం పని చేస్తుందని అంటున్నారని పేర్కొన్నారు. ఐహెచ్‌పీ అనే కంపెనీ ఈ మేరకు సెబీకి సమాచారం ఇచ్చిందని తెలిపారు. తొమ్మిది నెలల రేవంత్ పాలనలో జరుగుతున్న కుంభకోణాలకు సంబంధించిన వివరాలను ప్రజల ముందు వరుసగా ఉంచుతామని కేటీఆర్ తెలిపారు. కొడంగల్ ఎత్తిపోతల పథకం, ఫోర్త్ సిటీ వంటి కుంభకోణాల్లో వేల కోట్లు చేతులు మారాయని ఆరోపించారు. ముఖ్యమంత్రి స్వయంగా అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చి ఈ కాంట్రాక్టులు కట్టబెట్టారని ఆరోపించారు. అమత్ పథకం అనేది కేంద్ర ప్రభుత్వ పథకమనీ, అందుకే టెండర్లలో జరిగిన అక్రమాలపై కేంద్ర పట్టణాభివద్ధి శాఖ మంత్రులకు లేఖ రాశామని తెలిపారు. రాష్ట్రంలో బీజేపీకి చెందిన ఇద్దరు కేంద్ర మంత్రులు, 8 మంది ఎంపీలు ఉన్నా, అమత్ పథకంలో జరిగిన అవినీతిపై ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్‌తో బీజేపీ కుమ్మక్కు కాకపోతే పూర్తిస్థాయి ఎంక్వైరీకి కేంద్రం ఆదేశించాలని డిమాండ్ చేశారు.

## పవన్ కళ్యాణ్‌తో టీటీడీ ఈవో భేటీ



**అమరావతి -సూర్య వాస్తవం:** మంగళగిరి క్యాంపు కార్యాలయంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో టీటీడీ ఈవో శ్యామలరావు భేటీ అయ్యారు. లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి అంశంపై పవన్ ఆరా తీయగా, గత పాలకమండలి హయాంలో ప్రసాదంలో కల్తీ జరిగినట్లు ఈవో వివరించారు. టీటీడీ తరఫున సంప్రోక్షణ చర్యల గురించి చర్చించారు.

# శ్రీవారి లడ్డుపై జగడం

(మొదటిపేజీ తరువాయి)

తిరుమల లడ్డూ పంపిణీ 300 కేజీల నెయ్యి కూడా ఏపీ సర్కార్ సరఫరా చేసింది. నెయ్యి అయితే హోమ గుండంలో వాడి వుండవచ్చు!

ఇక తిరుమల లడ్డూ వ్యవహారమే దేశ వ్యాప్తంగా దుమారం రేపుతోంది. ఈ అంశంపై పలువురు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో తిరుమల పవిత్ర ప్రసాదమైన ఈ లడ్డూను.. ఈ ఏడాది జనవరిలో జరిగిన అయోధ్య రామ మందిరం ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో భక్తులకు పంపిణీ చేసినట్టు ఆలయ ప్రధాన పూజారి ఆచార్య సత్యేంద్ర దాస్ తాజాగా తెలిపారు.



అయితే, ఎన్ని లడ్డూలు వచ్చాయన్నదానిపై తనకు స్పష్టంగా తెలియదని.. 300 కేజీల వరకూ లడ్డూ ప్రసాదంగా వచ్చినట్టు అంచనా వేశారు. ఆ విషయం ఆలయ ట్రస్ట్‌కు స్పష్టంగా తెలుసని చెప్పారు. అక్కడి నుంచి వచ్చిన లడ్డూలను భక్తులకు ప్రసాదంగా పంపిణీ చేసినట్లు తెలిపారు. పవిత్ర ప్రసాదంలో జంతువుల కొవ్వు కలపడం అన్నది క్షమించరాని నేరం అని.. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. 'వైష్ణవులు, కొందరు భక్తులు కనీసం వెల్లుల్లి, ఉల్లిపాయ కూడా ముట్టరు. అలాంటి పరిస్థితుల్లో నెయ్యిలో కొవ్వు కలిపారనడం నిజంగా దురదష్టకరం. ఇది హిందువుల విశ్వాసాలను ఎగతాళి చేయడమే' అని అన్నారు. దీంతో పాటు 300 కేజీల నెయ్యి కూడా అయోధ్యలో రామమందిర ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి అప్పటి ఏపీ సర్కార్ సరఫరా చేసిందని అధికార వర్గాలు తెలిపాయి.

నెయ్యిని సరఫరా చేసిన ఏఆర్ డెయిరీ ఫుడ్ ప్రయివేట్ లిమిటెడ్‌ను దేవాలయం పాలకమండలి బ్లాక్‌లిస్టులో పెట్టిందని, కల్తీ నెయ్యిని సరఫరా చేసినందుకు ఆ కంపెనీపై చట్టపరమైన చర్యలు ప్రారంభించామని టీటీడీ కార్యనిర్వహణాధికారి జె.శ్యామలరావు తెలిపారు. అయితే తనపై వచ్చిన ఆరోపణలను ఏఆర్ డెయిరీ తోసిపుచ్చింది. ల్యాబ్ నివేదికను సవాలు చేశామని తెలిపింది. పైగా జూన్, జులై నెలల్లో మాత్రమే టీటీడీకి నెయ్యి సరఫరా చేశామని చెప్పింది. తిరుమల దేవాలయానికి ప్రతి రోజూ 10 టన్నుల నెయ్యి అవసరమవుతుందని, అందులో తాము 0.1 శాతం కూడా సరఫరా చేయలేదని వివరణ ఇచ్చింది. ఇది రాజకీయ వివాదంగా మారిందని అంటూ నెయ్యి కన్‌సైన్‌మెంటును అక్రెడిటెడ్ ల్యాబ్ నివేదికతో పాటు పంపామని గుర్తు చేసింది. 'నివేదికలో మా పేరు లేదు. ల్యాబ్ ఫలితాలు జంతు సంబంధమైన మందులు వంటి ఇతర కారణాలను కూడా ప్రస్తావించాయి' అని తెలిపింది.

కాగా, ఈ ఏడాది జనవరి 22న అయోధ్యలో నిర్మించిన రామ మందిరంలో రామ్‌లల్లా విగ్రహానికి ప్రాణప్రతిష్ట కార్యక్రమం ఘనంగా జరిగిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమం కోసం లక్ష లడ్డూ ప్రసాదాలను తిరుమల తిరుపతి దేవస్థానం ప్రత్యేకంగా తయారు చేసి పంపింది. అయోధ్య ఆలయ కమిటీ సభ్యులు ప్రాణప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు, భక్తులకు ఈ లడ్డూలను ప్రసాదంగా పంపిణీ చేసింది. ప్రధాని మోడీ నేతత్వంలో జరిగిన ఈ వేడుకలకు దాదాపు 8 వేల మంది ప్రముఖులు హాజరయ్యారు.

### శ్రీవారి లడ్డూ కల్తీపై నివేదికివ్వండి

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గత వైసీపీ ప్రభుత్వ కాలంలో టీటీడీ తయారు చేసిన ప్రసాదం కల్తీ సరుకులతో, జంతు కొవ్వుతో తయారైందని చెప్పడంతో పెద్ద దుమారం చెలరేగింది. కాగా, తిరుమల శ్రీవారి మహాప్రసాదం లడ్డూలో జంతువుల కొవ్వు కలిసిన కల్తీ నెయ్యి వాడిన ఘటనను కేంద్రం తీవ్రంగా పరిగణించింది. ఈ ఘటనపై సమగ్ర నివేదిక ఇవ్వాలని ఏపీ సర్కారును కేంద్ర మంత్రి నడ్డా కోరారు. ఢిల్లీలో ఆయన మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబుతో తాను మాట్లాడానని, వారి వద్ద ఉన్న సమాచారాన్ని పంపాలని కోరానన్నారు. ఫుడ్ సేఫ్టీ స్టాండర్డ్ అథారిటీ ఆఫ్ ఇండియా నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. మరోవైపు, ఈ ఆరోపణలపై సమగ్ర దర్యాప్తు అవసరమని, దోషులకు తగిన శిక్ష పడాల్సిందేనని కేంద్ర ఆహార శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి పేర్కొన్నారు. కల్తీ నెయ్యి ఆరోపణలపై సీబీఐ దర్యాప్తు జరిపించాలని కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ డిమాండ్ చేశారు. ఇది కేవలం కుంభకోణమే కాదని, హిందూయిజం నాశనానికి జరిపిన కుట్రగా ఆయన అభివర్ణించారు.

### సుప్రీం కోర్టులో పిటిషన్

తిరుమల కల్తీ నెయ్యి వివాదం సుప్రీంకోర్టుకు చేరింది. తిరుమల లడ్డూ కల్తీతో హిందువుల మనోభావాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, ఈ విషయంలో కోర్టు జోక్యం చేసుకుని హిందువుల మతపరమైన హక్కులను కాపాడాలని సత్యం సింగ్ అనే న్యాయవాది పిటిషన్ దాఖలు చేశారు.

# పునరావాస కేంద్రంగా తిరుమలను మార్చేశారు..!

(మొదటిపేజీ తరువాయి)

ఇష్టానుసారంగా చేశారని సీఎం చంద్రబాబు మండి పడ్డారు. కొండపై వ్యాపారాలు చేశారని ఆరోపించారు. అన్యమత స్తులను టీటీడీ చైర్మన్‌గా చేశారని అన్నారు. రాజకీయ కేంద్రంగా టీటీడీని వాడుకున్నారని సీఎం చంద్రబాబు తెలిపారు. తిరుమల లడ్డూ నాణ్యత, సువాసనలో ఎంతో విశిష్టత ఉందని సీఎం చంద్రబాబు తెలిపారు. స్వామి వారి మహత్యం ఉంది కాబట్టే ఎంతో మంది లడ్డూని కాపీరైట్ చేయాలనుకున్నా చేయలేకపోయారని అన్నారు. అంతటి విశిష్టత ఉన్న లడ్డూకి వాడే పదార్థాలకు రివర్స్ టెండరింగ్ పెట్టి నాణ్యత దెబ్బతీశారని సీఎం చంద్రబాబు మండిపడ్డారు. నాసిరకం వారికి గేట్లు తెరిచినట్లుగా రివర్స్ టెండరింగ్ నిబంధనలు మార్చేశారని సీఎం చంద్రబాబు ఆరోపించారు. ఫలితంగా ప్రధాన సంస్థలు ఏవీ టెండర్‌లో పాల్గొనలేక పోయాయని సీఎం చంద్రబాబు తెలిపారు. అలాంటిది వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆలయ ప్రతిష్టను దెబ్బతీశారని సీఎం చంద్రబాబు ధ్వజమెత్తారు. ట్రస్టు బోర్డుల నియామకాలు ఓ గ్యాంబ్లింగ్‌గా మార్చేశారని చెప్పారు. ఇష్టానుసారంగా వీఐపీ టిక్కెట్లు అమ్ముకున్నారని సీఎం చంద్రబాబు విమర్శించారు. అన్యమతస్తులను టీటీడీ చైర్మన్‌గా చేశారని చెప్పారు. రాజకీయ కేంద్రంగా టీటీడీని వాడుకున్నారని సీఎం చంద్రబాబు ఆరోపించారు. తిరుమల అన్నదానంలో భోజనం చేస్తేనే ఓ ప్రత్యేక అనుభూతి కలిగేలా కూటమి ప్రభుత్వంలో కార్యక్రమాలు చేపట్టామని పేర్కొన్నారు.

## 23న తిరుమల శ్రీవారి ఆలయంలో శాంతి హోమం

**- శ్రీవారి లడ్డూ ప్రసాదాల నాణ్యతపై భక్తుల సంతృప్తి**

**- టీటీడీ ఈవో జె.శ్యామల రావు**

**తిరుపతి-సూర్య వాస్తవం:** ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తుల శ్రేయస్సుతో పాటు లడ్డూ ప్రసాదాల పవిత్రత, దైవత్వాన్ని పునరుద్ధరింపజేసేందుకు తిరుమల శ్రీవారి ఆలయంలో సెప్టెంబర్ 23న శాంతి హోమం నిర్వహించనున్నట్లు టిటిడి ఈవో జె.శ్యామలరావు చెప్పారు. తిరుపతిలోని శ్రీ పద్మావతి విశ్రాంతి భవనంలో టీటీడీ ఈవో, అదనపు సీహెచ్ వెంకయ్య చౌదరితో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది శ్రీవారి భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా శ్రీవారి నైవేద్యంలో వాడే నెయ్యిలో కల్తీ ఉందని గుర్తించాం. సర్వపాప పరిహారార్థం, భక్తుల శ్రేయస్సును ఆకాంక్షిస్తూ సోమవారం ఉదయం 6 నుంచి 10 గంటల వరకు తిరుమలలోని బంగారు భావిప్యంత ఉన్న యాగశాలలో శాంతి హోమం నిర్వహించాలని టీటీడీ నిర్ణయించినట్లు తెలిపారు. ఇదివరకే ఆగస్టు 15 నుండి 17వ తేదీ వరకు టీటీడీ మూడు రోజులపాటు పవిత్రోత్సవాలను ఆకమోక్తంగా నిర్వహించిందని, అయితే శ్రీవారి నైవేద్యంలో కల్తీ పదార్థాలు ఉన్నది గుర్తించినందున, అందుకు పరిహారణగా శాంతి హోమం నిర్వహించాలని ఆగమ సలహా మండలి నిర్ణయించినట్లు చెప్పారు. లడ్డూల రుచిని మెరుగుపరిచేందుకు టీటీడీ చేపట్టిన చర్యలను వివరిస్తూ, టీటీడీ ప్రస్తుతం ఆవు నెయ్యి కొనుగోలు విధానాన్ని పూర్తిగా మార్చివేసిందని, స్వచ్ఛమైన ఆవునేయిని ఎంతో పారదర్శకంగా కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. ఈ సంస్కరణలతో ఇప్పుడు లడ్డూ ప్రసాదం రుచి అనేక రెట్లు మెరుగుపడిందని, భక్తులు కూడా ఎనలేని సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని ఈవో వివరించారు. జేఈవో వీరబ్రహ్మం, శ్రీరామకృష్ణ దీక్షితులు తదితరులు పాల్గొన్నారు.

## గురురాజాలో అట్టహాసంగా ప్రో వాలీబాల్ పోటీలు

**నంద్యాల-సూర్య వాస్తవం ప్రతినిధి**

నంద్యాల పట్టణం ఎన్జీవోస్ కాలని లోని శ్రీ గురు రాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు ఇంట్రా స్కూల్ ప్రో వాలీబాల్ టోర్నమెంట్ ఘనంగా నిర్వహించారు. ఈ క్రీడా పోటీలకు ముఖ్య అతిథులుగా గురు రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ డా. పి దస్తగిరి రెడ్డి, నంద్యాల పార్లమెంటు తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి ఎన్ ఎం డి ఫిరోజ్, డాక్టర్ రవి కృష్ణ పాల్గొన్నారు. ఇంట్రా స్కూల్ వాలీబాల్ -2024 అంతర్ పాఠశాల భాగంగా క్రీడాకారులను 14 బృందాలుగా ఏర్పాటు చేసి వాలీబాల్ క్రీడలను నిర్వహించారు. అతిథులు జాతీయ క్రీడా పతాకాలను ఆవిష్కరించారు. అనంతరం క్రీడాకారుల గౌరవ వందనాన్ని స్వీకరించారు .క్రీడలను బెలూన్ ఎగరవేసి అట్ట హాసంగా ప్రారంభించారు .ఈ సందర్భంగా చైర్మన్ దస్తగిరి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో దాగివున్న క్రీడా ప్రతిభా శక్తిని వెలికి తీయాలని సదుద్దేశంతో విద్యార్థులను 14 బృందాలుగా ఏర్పాటు చేసి క్రీడా టోర్నమెంట్ నిర్వహించడమైనది .విద్యార్థులకు విద్యతోపాటు క్రీడలపట్ల ఆసక్తిని పెంచి ,వారిలో దాగివున్న శారీరక దారుద్య శక్తిని పెంపొందించాలని నాయకత్వ లక్షణాలను బాల్య దశలో మెరుగుపరచుకోవడానికి ఈ







క్రీడలు ఎంతో అవసరమని ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నాము. విజేతలకు అతిధులు ట్రోఫీతోపాటు మెడల్స్ ను అందజేసి వారి విజయాలను ప్రశంసించారు. క్రీడా పోటీల యందు ఏపీ స్టేట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏపీ రెడ్డి నాగరాజు, దివాకర్ లింగమయ్య , బాలకృష్ణ , సాల్మన్ రాజు పాల్గొన్నారు. గురు రాఘవేంద్ర విద్యా సంస్థల డైరెక్టర్లు పి . మౌలాలి రెడ్డి, షేక్షావలి రెడ్డి పాల్గొని నిర్నే తలుగా వ్యవహరించిన వ్యాయామ ఉపాధ్యాయులకు బహుమతులు అందజేశారు.

Truth of News
సూర్య
http://www.suryavastavam.in
వాస్తవం

## సంపాదకీయం

# మారిపోయిన యుద్ధం

యుద్ధ విమానాలు గాల్లోకి ఎగరలేదు.. బాంబుల వర్షం కురిపించలేదు.. సైనికులు యుద్ధ క్షేత్రంలోకి రాలేదు.. తుపాకుల నుంచి బుల్లెట్ల వర్షం కురిపించలేదు. కానీ యుద్ధం జరిగింది.. ఉగ్రవాదుల ప్రాణాలు పోయాయి. ఇది సరికొత్త యుద్ధం.. సాంకేతిక సమరం. ఇంతవరకూ, హ్యాకింగ్ చేయడం.. ప్రభుత్వ వ్యవస్థలను స్తంభింప చేయడం వంటి టెక్నిలక్ వార్‌లు చూసాం. అయితే, ఇప్పుడు అదే టెక్నాలజీతో ప్రత్యర్థుల చేతుల్లో ఉన్న వస్తువులను పేల్చే యుద్ధ తంత్రం వచ్చేసింది. ఇది శాంపిల్ మాత్రమే.. ఇది నిజం.. సెప్టెంబర్ 18న ఇజ్రాయెల్, యుద్ధంలో "కొత్త శకం" ప్రారంభమైందని చెప్పకనే చెప్పింది. నిన్నటి వరకూ యుద్ధ విమానాలు, వార్ షిప్‌లు, ఆర్మీ సోల్జర్లతో నడిచిన యుద్ధంలో ఇప్పుడు రూటు మార్చింది. మిడిల్ ఈస్ట్‌ను విస్తృత యుద్ధం అంచుకు నెట్టివేసిన హిజ్బుల్లా లక్ష్యంగా ఇజ్రాయెల్ సరికొత్త యుద్ధాన్ని ప్రారంభించింది. ఇటీవల లెబనాన్‌లో చేసిన జంట దాడులతో తన కొత్త రూపాన్ని నిశ్శబ్దంగా అంగీకరించింది. ఇది ఎవ్వరూ ఊహించని విధ్వంసం. సెప్టెంబర్ 17న లెబనాన్‌లోని హిజ్బుల్లా తీవ్రవాదులు వాడుతున్న పేజర్లే బాంబులుగా మారాయి. టెక్స్ట్ మెసేజ్‌లు కోసం వాడే ఈ యంత్రం చేతిల్లోనో.. జేబుల్లోనో.. టేబుల్ పైనో.. ఎక్కడుంటే అక్కడే పేలిపోయి, ప్రాణాలు తీశాయి. ఒకటి కాదు రెండు కాదు, లెబనాన్ వ్యాప్తంగా వేల సంఖ్యలో పేజర్లు పేలిపోవడం ప్రపంచాన్ని ఉలిక్కిపడేలా చేసింది. ఈ పేలుళ్లలో చిన్నారులతో సహా 12 మంది మృతి చెందారు. దాదాపు 3 వేల మంది గాయపడ్డారు. ఇది ఎలా జరిగిందో అర్థం చేసుకొని, తేరుకునే లోపే, లెబనాన్ బీరుట్‌తో పాటు దక్షిణ లెబనాన్‌లో వాకీ–టాకీలు కూడా పేలడం ప్రారంభించాయి. సెప్టెంబర్ 18న జరిగి వాకీ–టాకీ పేలుళ్లలో 20 మంది మృతి చెందగా, దాదాపు 500 మంది గాయపడ్డారు.సరిగ్గా 24 గంటల్లోనే రెండు పరికరాలు బాంబులుగా మారి ప్రాణాలు తీసాయి. ఇవి రోజూ మనం వాడుతున్న సెల్ ఫోన్ల వంటివే. పేజర్లు.. మెసేజ్‌ల కోసం మాత్రమే వాడితే, ఇన్‌స్టెంట్ వాయిస్ కమాండ్ల కోసం వాకీ–టాకీలు వాడతారు. అయితే, ఇలాంటి అనూహ్య దాడులకు ఇజ్రాయెలే కారణమని లెబనాన్‌లోని హిజ్బుల్లాతో పాటు, ఇరాన్ కూడా నిప్పులు చెరుగుతుంటే.. ఇజ్రాయెల్ మాత్రం, ఎప్పటి లాగే మౌనంగా ఉంది. దీనికి కారణం మేమని గానీ, మేము కాదు అని గానీ ఇజ్రాయెల్ ఇంత వరకూ చెప్పనే లేదు. సెప్టెంబర్ 17 నాటి పేజర్ పేలుళ్లపై వ్యాఖ్యానించడానికి ఇజ్రాయెల్ రక్షణ మంత్రి యోవ్ గాలంట్ నిరాకరించిన తర్వాత.. 24 గంటల్లో.. అంటే, సెప్టెంబర్ 18న ఉత్తర ఇజ్రాయెల్‌లోని రామత్–డేవిడ్ వైమానిక దళ స్థావరాన్ని సందర్శించారు గాలంట్. అప్పుడు గానీ ఈ దాడులకు సంబంధించి నోరు విప్పారు. అందులోనూ, చాలా స్ట్రాటజిక్‌గా మాట్లాడారు. "మేము ఈ యుద్ధంలో కొత్త శకం ప్రారంభంలో ఉన్నాం. కాలానికి తగ్గట్లు మనల్ని మనం తయారుచేసుకోవాలి" అని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి గాలంట్ అన్నారు. ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ అద్భుతమైన విజయాలను ప్రశంసిస్తూ.. దేశ భద్రతా ఏజెన్సీ, షిన్ బెట్‌తో పాటు, దాని గూఢచార సంస్థ మొసాద్‌తో కలిసి ఇజ్రాయెల్ దిగ్విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అయితే, ఈ మాటలను బట్టి, లెబనాన్‌లో జరిగిన ఘటనలకు ఇజ్రాయెల్ కారణమని స్పష్టంగానే తెలుస్తుంది.ఇజ్రాయెల్ ఇంత త్వరగా ఇది తమ పని అని చెబుతుందని ఎవ్వరూ అనుకోలేదు. ఒక విధంగా రక్షణ మంత్రి గాలంట్ వ్యాఖ్యలు ఈ జంట దాడుల్లో ఇజ్రాయెల్ పాత్రను స్పష్టంగా అంగీరించినట్లే అనుకోవాలి.

సెప్టెంబర్ 17 నాటి ఆపరేషన్ ? ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్, గూఢచార సంస్థ మొస్సాద్ కలిసి చేసిన ఉమ్మడి ప్రయత్నమనే నివేదికలు ఉన్న తరుణంలో? గాలంట్ వ్యాఖ్యలను కూడా కలుపుకుంటే, లెబనాన్ జంట దాడులు హిజ్బుల్లాపై ఇజ్రాయెల్ చేస్తున్న యుద్ధంలో భాగమనే అనుకోవాలి. ఒక విధంగా ఇది "యూజ్ ఇట్ ఆర్ లూజ్ ఇట్" అనే కీలక నిర్ణయం తీసుకోవాల్సిన తరుణంలోనే ఇజ్రాయెల్ దీనికి సిద్ధపడినట్లు తెలుస్తోంది. అంటే, లెబనాన్‌లోని హిజ్బుల్లా గ్రూపు వాడుతున్న పేజర్లలో పేలుడు సామాగ్రిని తయారీ దశలోనే అమర్చిన ఇజ్రాయెల్ వాటిని వాడాల్సిన టైమ్ వచ్చింది కాబట్టి వాడేసినట్లు తెలుస్తోంది. ఇరాన్ మద్దతు ఉన్న హమాస్, హిజ్బుల్లాతో యుద్ధం చేయడానికి ఇజ్రాయెల్ సెప్టెంబర్ 16న ఓటు వేసింది. ఇది జరిగిన కొన్ని గంటల తర్వాత పేజర్ పేలుళ్లు సంభవించడం ఇజ్రాయెల్ ప్రిప్లాన్డ్‌గానే ఈ అటాక్ చేసిందని చెప్పకనే చెబుతోంది.హిజ్బుల్లా, ఇజ్రాయెల్ మధ్య దాదాపు ఒక సంవత్సరం పాటు నడిచిన సంఘర్షణల తర్వాత, దక్షిణ లెబనాన్, ఉత్తర ఇజ్రాయెల్‌లో పదివేల మంది ప్రజలు వేరే ప్రాంతాలకు వెళ్లిపోయారు. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ప్రభుత్వానికి ఇజ్రాయెల్ నివాసితులు తిరిగి రావడం రాజకీయ అవసరంగా మారింది. అందుకే, ఇజ్రాయెల్ తన అధికారిక యుద్ధ లక్ష్యాన్ని మొదటిసారి ప్రకటించి, హిజ్బుల్లాపై యుద్ధానికి ఓటు వేసింది. సెప్టెంబర్ 18న, నెతన్యాహు తన ఇజ్రాయెల్ ఉత్తరాన నివశించే ప్రజలను సురక్షితంగా వారి ఇళ్లకు తిరిగి తీసుకురండి అని కూడా ప్రకటించారు. తర్వాత, ఇజ్రాయెల్ డిఫన్స్ ఫోర్స్ తన 98వ శాఖను గాజా నుండి ఉత్తర ఇజ్రాయెల్‌కు తరలించే విషయం బయటపడింది. దీన్ని బట్టి, ఇజ్రాయెల్ ఉత్తర దిశలో యుద్ధం తీవ్రతరమవుతుందని అప్పుడే హింట్ ఇచ్చినట్లయ్యింది. తైవన్‌కు చెందిన గోల్డ్ అపోలో తన బ్రాండ్ పేరుతో వచ్చిన పెజర్లను తాము తయారుచేయలేదనీ.. బుడాపెస్ట్–నమోదిత పంపిణీదారుకు చెందిన కంపెనీకి తమ బ్రాండ్‌తో పేజర్లు తయారు చేయడానికి అనుమతి ఇచ్చామనీ, బహుశా పేలుడుకు గురైన పేజర్లు అక్కడి నుండే వచ్చి ఉండొచ్చని ప్రకటించింది. అయితే, హంగేరియన్ అధికారులు గోల్డ్ అపోలో వ్యాఖ్యలను ఖండించారు. ఃంఅ కన్సల్టింగ్ సంస్థకు తయారీ సైట్‌లు లేవని, అది కేవలం "బిజినెస్ బ్రోకర్"గానే ఉందని అన్నారు.ఏది ఏమైనప్పటికీ, పేలుడుకు కారణమైన ఈ పరికరాలు ఎక్కడ నుండి వచ్చాయన్నది సస్పెన్స్‌గానే ఉంది. అయితే, తక్కువ–టెక్నాలజీతో తయారు చేసిన వైర్‌లెస్ కమ్యూనికేషన్ పరికరాలు శత్రు సైన్యాల నిఘాకు అందవనే కారణంతోనే హిజ్బుల్లా వాటిని వాడినప్పటికీ అవి వాళ్లకు యమపాశాలయ్యాయి. ఈ పరిణామం, తైవాన్ నుండి హంగేరీ వరకు విస్తరించి ఉన్న సీక్రెట్ సరఫరా గొలుసుపై అనుమానాలను రేకెత్తించాయి. తైవాన్ తయారీదారు గోల్డ్ అపోలో నుండి ఆర్డర్ చేసిన పేజర్ల బ్యాచ్‌లో ఇజ్రాయెల్ పేలుడు పదార్థాలను దాచిపెట్టడం, హిజ్బుల్లా లక్ష్యంగానే చేసిన పని అని కొన్ని నివేదికలు చెబుతున్నాయి..ఈ మధ్యలో.. లెబనాన్‌లో జరిగిన హననంపై యునైటెడ్ నేషన్స్ హ్యూమన్ రైట్స్ చీఫ్, వోల్కర్ టర్క్ కీలక వ్యాఖ్యలు చేశారు. పేజర్ దాడులు అంతర్జాతీయ మానవతా చట్టాన్ని ఉల్లంఘించాయని అన్నారు. బూబీ ట్రాప్‌లను ఉపయోగించడాన్ని అంతర్జాతీయ సమాజం నిషేధించిన విషయాన్ని గుర్తుచేశారు. పౌరులు ఆకర్షితులయ్యే వస్తువుల్లో.. లేదంటే, సాధారణ పౌర జీవితంలో రోజువారీ ఉపయోగించే వస్తువుల్లో మోసపూరితంగా ఇలాంటి పేలుడు పదార్థాలు ఉంచడం అంతర్జాతీయ చట్టాలకు విరుద్ధమని తేల్చారు.

# ఉపాధ్యాయురాలు @ ముఖ్యమంత్రి ..!

**తిరుపతి-సూర్య వాస్తవం**



అతిశీ మార్లీనా సింగ్ ఓ టీచర్‌గా, సామాజిక కార్యకర్తగా, మంత్రిగా మంచి పేరు తెచ్చుకున్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ మద్యం కుంభకోణంలో అరెస్ట్ అయినప్పటి నుంచి ఆమ్ ఆద్మీ పార్టీలో కీలకంగా మారారు. ఢిల్లీ ప్రభుత్వంలో విద్యా, పీడబ్ల్యూడీ, కల్చర్, ఫైనాన్స్, టూరిజం శాఖలు నిర్వర్తించారు. ఆప్ పొలిటికల్ అఫైర్స్ కమిటీలో సభ్యులుగానూ ఉన్నారు. తర్వాత విద్యాశాఖ మంత్రిగానూ బాధ్యతలు చూశారు. ప్రస్తుతం ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి ఢిల్లీలో ఆ పదవి చేపట్టిన మూడో మహిళగా నిలిచారు.

అతిశీ మార్లీనా సింగ్ 1981 జూన్ 8న పుట్టారు. ఈమె తల్లిదండ్రులు విజరు సింగ్, త్రిప్తా వాహి ఢిల్లీ విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్లు. అభ్యుదయ భావాలు కలిగిన వీరు మార్క్స్, లెనిన్ కలయికతో కూతురికి అతిశీ మార్లీనా సింగ్ అని పేరు పెట్టారు. అయితే రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత ఇంటిపేరును వాడడం మానుకున్నారు. పంజాబీ మూలాలు ఉన్న తోమర్ రాజ పుత్రుల వంశానికి చెందిన అతిశీ తనను తన వంశం కంటే పనితోనే అందరూ గుర్తు పెట్టుకోవాలని కోరుకున్నారు. అందుకే తన ఇంటి పేరుతో కంటే అతిశీగానే అందరి మధ్యలో ఉండాలని నిర్ణయించుకొని ఇంటి పేరును తొలగించుకున్నారు.

### విద్యాభ్యాసం

విద్యా వంతులైన తల్లిదండ్రుల స్ఫూర్తితో అతిశీ ఉన్నత విద్యను అభ్యసించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఢిల్లీలోని స్ప్రింగ్డేల్స్ స్కూల్‌లో ప్రాథమిక విద్యాభ్యాసం పూర్తి చేశారు. సేయింట్ స్టీఫెన్స్ కాలేజీ నుంచి 2021లో చరిత్రలో డిగ్రీ పట్టా అందుకున్నారు. తర్వాత చీవ్‌నింగ్ స్కాలర్‌షిప్‌తో ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో 2003లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ కూడా చరిత్రలోనే చేశారు. తర్వాత 2005లో ఆక్స్‌ఫర్డ్‌లోని మాగ్‌డాలెన్ కాలేజీలో రోడ్స్ స్కాలర్‌గా ఉండి 'ఎడ్యుకేషనల్ రీసెర్చ్' విభాగంలో రెండోసారి మాస్టర్స్ పట్టా అందుకున్నారు.

### రైతుగానూ...

చదువు పూర్తి చేసిన తర్వాత కొంతకాలం ఆంధ్రప్రదేశ్‌లోని రిశి వ్యాలీ స్కూల్‌లో చరిత్ర, ఇంగ్లీష్ టీచర్‌గా పనిచేశారు. అయితే దీని వల్ల కేవలం తనకు మాత్రమే ప్రయోజనం ఉంటుందనీ, నలుగురికి ఉపయోగపడేలా ఇంకేదో చేయాలని భావించారు.

భర్త ప్రవీణ్ సింగ్‌తో కలిసి మధ్యప్రదేశ్‌లోని ఓ మారుమూల గ్రామంలో కొంత కాలం సేంద్రియ వ్యవసాయం చేశారు. అలాగే అక్కడి చిన్నారులకు చదువు నేర్పించారు. విద్య పట్ల వారిలో ఆసక్తి పెంచేందుకు పలు విద్యా కార్యక్రమాల్ని చేపట్టారు. దీనికోసం అక్కడి స్వచ్ఛంద సంస్థలతో కలిసి పని చేశారు. ఈ సందర్భంలోనే ఆమ్ ఆద్మీ పార్టీ



నాయకులతో ఆమెకు పరిచయం ఏర్పడింది. సమాజం కోసం ఆమె చేస్తున్న కృషిని గుర్తించి తమ పార్టీలోకి రావల్సిందిగా ఆహ్వానించారు.

### రాజకీయాల్లోకి అరంగేట్రం

2013 జనవరిలో ఆమ్ ఆద్మీ పార్టీతో అతిశీ తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. తొలి నుండే పార్టీ బలోపేతం కోసం తీవ్రంగా కృషి చేశారు. పార్టీ ప్రాథమిక పాలసీలు రూపొందించడంలో కీలక పాత్ర పోషించారు. తర్వాత ఆప్ అధికార ప్రతినిధిగా కూడా పనిచేశారు. ఢిల్లీలోని కల్కాజీ ప్రాంతానికి ఆప్ ప్రతినిధిగా, ఆప్ పొలిటికల్ అఫైర్స్ కమిటీ సభ్యురాలిగా పని చేశారు. ఈస్ట్ ఢిల్లీ లోక్‌సభ నియోజకవర్గంలో పార్టీని ముందుండి నడిపించారు. 2015లో మధ్యప్రదేశ్‌లోని ఖాండ్వా జిల్లాలో జరిగిన చారిత్రాత్మక జల సత్యాగ్రహంలో కూడా పాల్గొన్నారు. ఆ తర్వాత జరిగిన నిరసనలు, న్యాయ పోరాటంలో మద్దతునిచ్చారు. 2015 జులై నుంచి 2018 ఏప్రిల్ వరకు ఢిల్లీ మాజీ విద్యాశాఖ మంత్రి మనీష్ సిసోడియాకు సలహాదారురాలిగా పని చేశారు. విద్యా వ్యవస్థను మెరుగుపరడానికి ఎంతగానో కృషిచేశారు. తనలోని విశేషమైన నైపుణ్యాలతో అతి తక్కువ కాలంలోనే గొప్ప నాయకురాలిగా ఎదిగారు.

2019 లోక్‌సభ ఎన్నికల్లో అతిశీ తూర్పు ఢిల్లీకి ఇన్‌ఛార్జ్‌గా నియమితులయ్యారు. ఆ ఎన్నికల్లో పార్లమెంట్ స్థానం నుంచి బరిలోకి దిగారు. అయితే బీజేపీ అభ్యర్థి గౌతమ్ గంభీర్ చేతిలో ఓడిపోయారు. 2020లో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి కల్కాజీ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థిపై 11 వేల ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. అలా పార్టీ వ్యవహారాల్లో పట్టు సాధించిన అతిశీ, గోవాలో ఆప్ ఛీఫ్‌గా వ్యవహరించారు. ఢిల్లీలోని విద్యాసంస్థలు అతిశీ సారథ్యంలో గణనీయంగా మెరుగుపడ్డాయని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. కొన్ని నివేదికల ప్రకారం ఢిల్లీ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, విద్యా హక్కు చట్టం ప్రకారం స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీలను ఏర్పాటు చేయడం, ప్రైవేట్ పాఠశాలలు ఇష్టానుసారంగా ఫీజులు పెంచ కుండా నిబంధనలను పటిష్ఠం చేయడం, స్కూల్ కరికులంలో 'హ్యాపీనెస్' పాఠ్యాం శాలను రూపొందించడంలో ఆమె ముఖ్య మైన పాత్ర పోషించారు. విద్యార్థుల భావోద్వేగాలపై దృష్టిపెట్టి వారిలో పలురకాల స్కిల్స్‌ను పెంపొందించడంపై ప్రత్యేకంగా కృషి చేశారు.

### ఏకైక మహిళా మంత్రిగా...

మంత్రిమండలి పునర్ వ్యవస్థీకరణలో భాగంగా 2023 మార్చి 9న ఆమె మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఢిల్లీ కేబినెట్‌లో ఏకైక మహిళా మంత్రిగా ఆర్థిక, ఎడ్యుకేషన్, పబ్లిక్ వర్క్స్, పవర్, రెవెన్యూ, లా, ప్లానింగ్, సర్వీసెస్, ఇన్ఫర్మేషన్ అండ్ పబ్లిసిటీ, విజిలెన్స్ శాఖలను నడిపించారు. మద్యం కుంభకోణంలో పార్టీ కీలక నేతలందరూ జైలుకు వెళ్లడంతో అన్ని కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారు. ప్రభుత్వ పరమైన నిర్ణయాల్లోనూ తనదైన పాత్ర పోషించారు. ప్రజల మన్ననలను పొందారు. పార్టీ ప్రతిష్టను నిలబెట్టే బాధ్యతను తన భుజాలపై వేసుకున్నారు. తన వాగ్దాటితో ప్రతిపక్షాలను ముప్పతిప్పలు పెట్టారు. అందుకే అరవింద్ కేజ్రివాల్ రాజీనామాతో ఢిల్లీ ముఖ్యమంత్రిగా అతిశీ పేరును ఏకగ్రీవంగా ఆప్ పార్టీ ఖరారు చేసింది. షీలా దీక్షిత్, సుష్మా స్వరాజ్ తర్వాత ఢిల్లీకి మూడో మహిళా ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన 43 ఏండ్ల అతిశీ అతి పిన్న సీఎంగానూ గుర్తింపు తెచ్చుకున్నారు.

## విజయవాడ వరద బాధితులకు

# విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం సాయం







**విజయవాడ-సూర్యవాస్తవం ప్రతినిధి:** ఇటీవల విజయవాడలో సంభవించిన వరదల కారణంగా ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో, విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం (వి.ఎస్.యూ) తమ సహాయ చర్యల్లో చురుకుగా పాల్గొంది. విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎస్. విజయ భాస్కర రావు నేతృత్వంలో వి.ఎస్.యూ ఎన్.ఎస్.ఎస్ విభాగం, వాలంటీర్లు, విద్యార్థులు, సిబ్బంది నిత్యావసర వస్తువులు, బియ్యం, దుప్పట్లు, దుస్తులు సేకరించి సుమారు 270 కిట్లుగా తయారు చేశారు. ది ఆటోమొబైల్ టెక్నీషియన్స్ అసోసియేషన్ హాల్ నందు ముఖ్య అతిథి ఆచార్య ఎస్. విజయ భాస్కర రావు చేతుల మీదుగా బాధితులకు రైస్ బ్యాగులు, నిత్యా వసర వస్తువులు మరియు దుస్తులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో చదువుతోపాటు విద్యార్థులను సమాజ సేవలో మమేకం చేయటం ఒక భాగమని తెలియజేశారు. వెళ్లారు. వి.ఎస్ .యు పకృతి విపత్తు ఎదురైనప్పుడు తమ వంతు సాయం చేయడంలో ముందుంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పి.జి. సెంటర్ ప్రిన్సిపల్ ఆచార్య టి. వీరా రెడ్డి, ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ డా. ఉదయ్ శంకర్ అల్లం, ప్రోగ్రాం అధికారులు డా. పి. శ్రీనివాసులు, డా. బి.వి. సుబ్బారెడ్డి, డి.కే.డబ్లు జూనియర్ కళాశాల ప్రోగ్రాం అధికారి టి. భారతి, ఆదిత్య డిగ్రీ కళాశాల పి.ఓ. కే.



అంకయ్య మరియు ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు , ది ఆటోమొబైల్ టెక్నిషియన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వెంకట రమణ (బాబ్జీ), టైర్స్ రిట్రేర్డ్డింగ్ వల్కనైజేషన్ అసోసియేషన్ గౌరవ ప్రెసిడెంట్ హుస్సేని బాబా, సీనియర్ జర్నలిస్టు మొహమ్మద్ షఫీ అహ్మద్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## నారాయణ సేవలో అన్నదానం

**అనంతపురం సిటీ – సూర్య వాస్తవం:** అనంతపురం పట్టణంలో ఆదివారం నాడు దాత మేడ ఫణి నారాయణ సేవ అన్నదాన కార్యక్రమం చిన్నారులకు అందజేశారు. ఈ సేవలో ఎవరన్నా పాల్గొనాలనుకుంటే శ్రీవారి సేవకులు సంప్రదించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్క శ్రీవారి ఆళ్లగడ్డ రాము సేవకునికి ధన్యవాదాలు తెలియజేశారు.

## బీసీ బాలికల హాస్టల్‌లో మంత్రి సవితమ్మ తనిఖీ

- విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్న మంత్రి, ఎమ్మెల్యే
- భోజనం, ఇతర మౌలిక సదుపాయాలు ఎలా ఉన్నాయని ఆరా





**అనంతపురం బ్యూరో– సూర్య వాస్తవం:** అనంతపురం నగరంలోని బీసీ బాలికల వసతి గృహాన్ని రాష్ట్ర బీసి సంక్షేమం, ఆర్థికంగా బలహీన వర్గాల సంక్షేమం, చేనేత అండ్ జౌళి శాఖా మంత్రి సవితమ్మ, అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. నగరంలోని అరవింద్ నగర్‌లో ఉన్న బీసీ వసతి గృహానికి నేరుగా మంత్రి, ఎమ్మెల్యే వెళ్లారు. వసతి గృహంలో ఉంటున్న విద్యార్థులతో మాట్లాడారు. ఇక్కడ సౌకర్యాలు ఎలా ఉన్నాయి, సమస్యలు ఏమైనా ఉన్నాయా అని ఆరా తీశారు. వసతి గృహంలో పరిస్థితిని పరిశీలించిన తర్వాత నిర్వాహకులకు, అక్కడి అధికారులకు కొన్ని సూచనలు చేశారు. వసతి గృహాల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదని ఈ సందర్భంగా వారు సూచించారు. అర్బన్ నియోజకవర్గ పరిధిలోని ప్రతి హాస్టల్ ను తనిఖీ చేస్తామని ఎక్కడ చిన్న లోపం ఉన్నా ఉపేక్షించేది లేదన్నారు. పేద పిల్లలు చదువుకునే హాస్టల్స్ లో వారికి భోజనం సక్రమంగా అందించాలని ప్రభుత్వం అందించే ప్రతి ఒక్కటి వారికి అందాలని దగ్గుపాటి అన్నారు.

## మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయము



**హిందూపురం టౌన్ –సూర్య వాస్తవం:** హిందుపురం పట్టణప్రజలకు తెలియజేయడము ఏమనగ సోమవారం 23-09-2024 తేదీన హిందూపూర్‌లో నరహమతపురం , నూర్ కాలనీ ,సిల్క్ కాలనీ ,సీ పీ ఐ కాలనీలకు 11 కే వీ లైన్ మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా ఉదయం 9:00 గంటల నుండి 02: 00గంటల వరకు విద్యుత్ అంతరాయము ఉండును కావున వినియోగదారుల సహకరించవలసినదిగా కోరుచున్నాము విద్యుత్ శాఖ,

## గురుమోహన్‌కు సన్మానం



**మైదుకూరు – సూర్య వాస్తవం:** మైదుకూరులో జరిగిన రైతు సేవా సమితి జిల్లా మహాసభలో తోటి వారికి అవసరమైనప్పుడు రక్తదానం చేయడంలో ప్రాణం సైతం లెక్కచేయకుండా యువ రైతులు రక్తదానం చేశారు. తిప్పిరెడ్డిపల్లెకు చెందిన కోటయ్య గారి గురు మోహన్ 20 సార్లు, కృష్ణాపురం గ్రామానికి చెందిన కర్థం సుబ్బారావు 7 సార్లు రక్తదానం చేసిన యువ రైతులకు సన్మానం చేశారు.

# జిల్లాకు అదనపు నీటిని తీసుకొచ్చేందుకు కృషి

- జీడిపల్లి రిజర్వాయర్‌ను పరిశీలించిన మంత్రి పయ్యావుల కేశవ్

**అనంతపురం బ్యూరో – సూర్య వాస్తవం :** హంద్రీనీవా నుంచి జిల్లాకు అదనపు నీటిని తీసుకొచ్చేందుకు కృషి చేస్తామని రాష్ట్ర ఆర్థిక అండ్ ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. ఆదివారం బెలుగుప్ప మండలంలోని జీడిపల్లి రిజర్వాయర్‌ను మంత్రి పయ్యావుల కేశవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాలకు నీటిని అందించే ప్రధాన కాలువగా ఉన్న హంద్రీనీవా కాలవపై రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పర్యటన చేపట్టడం జరిగిందన్నారు. కర్నూలు జిల్లాలోని మాల్యాల పంప్ హౌస్ పరిశీలించినతర్వాత జీడిపల్లి జలాశయాన్ని పరిశీలిస్తారన్నారు. హంద్రీనీవాలో ఇంతకు ముందు చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో ఆరు పంపులు పనిచేసేలా చేసామని, ఇప్పుడు 12 పంపులు పనిచేసి అదనంగా జిల్లాకు నీటిని తీసుకువచ్చే ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు.



అందులో భాగంగా క్షేత్రస్థాయిలో పర్యటన చేసి అవగాహన పెంచుకునే దిశగా జల వనరుల శాఖ మంత్రి ఈ కార్యక్రమం ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, క్షేత్రస్థాయిలో పర్యటించిన అనంతరం జిల్లా కేంద్రంలో అధికారులతో విస్తృత సమీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాకు ఏ రకంగా నీటిని అందించాలి, సత్వరంగా అన్ని ప్రాజెక్టులను ఏ రకంగా పూర్తి చేయాలి అనేదానిపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇప్పటికే ఆదేశాలు ఇచ్చారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల ప్రకారమే మంత్రి పర్యటన చేయడం జరుగుతోందన్నారు. ప్రధానంగా ఉరవకొండ నియోజకవర్గానికి అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఇరిగేషన్ మంత్రిని పర్యటనకు తీసుకురావడం జరిగిందని, 2014లో కూడా జల వనరుల శాఖ మంత్రి దేవనేని ఉమామహేశ్వరరావుని పర్యటనకు తీసుకురావడం జరిగిందని, ఒక పంపు నడిచే దగ్గర నుంచి 6 పంపులు నడిచేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఇప్పటికి హంద్రీనీవాలో ఆరు పంపులు మాత్రమే నడుస్తున్నాయని, గత ఐదేళ్ల కాలంలో ప్రభుత్వం మొద్దు నిద్రపోయిందని, ఒక కిలోమీటర్ కాలువను కూడా తవ్విన పాపాన పోలేదన్నారు. తాము మళ్ళీ అధికారంలోకి వచ్చిన వెంటనే జల వనరుల శాఖ మంత్రిని జీడిపల్లి జలాశయాన్ని పరిశీలించాలని ఆహ్వానించడం జరిగిందని, మంత్రి పర్యటన జిల్లాకు మంచి జరుగుతుందని ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకట నాయుడు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎంపీ,ఎమ్మెల్యే

## ఎం పి అంబికా లక్ష్మీనారాయణ, ఎం ఎల్ ఏ గుమ్మనూరు జయరాం...

**పామిడి– సూర్య వాస్తవం:**

గుంతకల్లు పట్టణంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న అనంతపురం ఎంపీ గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి వంద రోజులు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలమేరకు ఎన్డీఏ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమంలో గుంతకల్ నియోజకవర్గ శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం, అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మి నారాయణ, గుమ్మనూరు జయరాం సోదరుడు గుంతకల్లు ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామి, గుంతకల్లు పట్టణ అధికార సిబ్బంది గుంతకల్లు పట్టణంలో 18వ వార్డులో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని పాల్గొని , ఈ సందర్భంగా గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ ఇది మంచి ప్రభుత్వంఎందుకంటే ఆదివారం కూటమి ప్రభుత్వం 100 రోజులలో సాధించిన విజయాలపై ప్రభుత్వం 100 రోజుల్లో చేసిన మంచిని గురించి పట్టణ ప్రజలకు వివరిస్తూ మెగా డిఎస్సీ, అన్న కాంటీన్లు, పించన్ల పెంపు, లాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు , 1వ తేదీనే పించన్లు , ఉద్యోగులకు జీతాలు అందజేత, వరదలలో దెబ్బతిన్న వారికి వారి ఆశలకణుగుణంగా పాకేజీ ఇవ్వడం వంటివి చేశారు. త్వరలో ఒక్కొక్క హామీ అమలు దిశగా కూటమి ప్రభుత్వం ముందడుగు వేస్తుంది. దీపావళికి హామీ ఇచ్చిన ఉచిత గాస్ వంటి పథకాన్ని ప్రారంభిస్తారు. ప్రజల ఆకాంక్షళకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది. సంక్షోభం లోను సంక్షేమం సాధించి మొదటి 100 రోజుల్లోనే ఇది మంచి ప్రభుత్వమని ప్రజలచేత అనిపించుకునేలా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు పట్టణ టీడీపీ, జనసేన, బీజేపీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు, ఎన్‌డిఎ కూటమి సభ్యులు, సచివాలయ సిబ్బంది, ప్రభుత్వ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ఘోర రోడ్డు ప్రమాదం - నలుగురు మృతి

**అనంతపురం క్రైం – సూర్య వాస్తవం :**

అనంతపురం జిల్లా బుక్కరాయసముద్రం మండలం దయ్యాలకుంట గ్రామ సమీపంలో అర్ధరాత్రి ఒక లారీ, కారు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో నలుగురు యువకులు అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. నార్పల నుంచి అనంతపురంకి పప్పుల లోడుతో వస్తున్న లారి.. అనంతపురం నుంచి నార్పలకు వెళుతున్న కారు అర్ధరాత్రి సమయంలో ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో మృతి చెందిన నలుగురు యువకులు కూడా అనంతపురం పట్టణానికి చెందిన వారీగా పోలీసులు గుర్తించారు. మృతులు అంతా కూడా 24 సంవత్సరాల వయసున్న యువకులు ఒకరు మాత్రం 18 సంవత్సరాల యువకుడిగా గుర్తించారు. బలిజ పవన్, చాకలి పవన్, దాసరి శ్రీనివాసులు, ముస్తఫా(18) పట్టణంలోని స్టాలిన్ నగర్‌కి చెందినవారు. మృతులంతా కూడా స్నేహితులు కావడంతో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి...ప్రమాద ఘటన స్థలాన్ని జిల్లా ఎస్పీ జగదీష్ పరిశీలించారు. ప్రమాదం జరిగిన ఘటనపై స్థానికుల్ని అడిగి తెలుసుకున్నారు. అర్ధరాత్రి సమయం ప్రమాదం జరగటంతో అటుగా ఎవరు రాకపోవడం ప్రమాదం జరిగిన సమయంలో కారులోని వారంతా అలాగే ఇరుక్కుపోవడంతోనే వారంతా చనిపోయినట్లు తెలుస్తోందని అన్నారు. రోడ్డు వైడింగ్ కానీ ఇతరత్రా ఎటువంటి ఇబ్బందులు ఇక్కడ కనిపించలేదని.. లారీ డ్రైవర్ కొద్దిగా రైట్ లోకి రావడమే ఈ ప్రమాదానికి కారణంగా తెలుస్తోందన్నట్లు భావిస్తున్నారు. మృతదేహాలను అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం వారి కుటుంబ సభ్యులకు మృతదేహాలను అందించనున్నారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేస్తామని వెల్లడించారు.









# ఆక్రమణదారులపై ఎమ్మెల్యే ఆగ్రహం

**నల్లచెరువు – సూర్య వాస్తవం:**

మండల కేంద్రంలో అసంపూర్తిగా ఉన్న భవనం ఆక్రమణలకు గురవడంతో కబ్జాదారులపై కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ఆదివారం ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని స్థానిక కే. పూలకుంట రోడ్డులో గత 20 ఏళ్ల క్రితం బడుగు బలహీనవర్గాల విద్యార్థుల వసతి కోసం బీసీ సంక్షేమ వసతిగృహం నిర్మాణానికి అప్పటి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది.అయితే అప్పటి నుండి అది అర్ధాంతరంగా, అసంపూర్తిగా ఆగిపోయింది. దీంతో మండలానికి చెందిన కొంత మంది దానిని ఆక్రమించి తమ సొంత అవసరాలకు ఉపయోగించుకుంటున్నట్లు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఆరోపించారు. ఈ విషయమై ఆదివారం కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ కబ్జాకు గురైన అసంపూర్తి బిసి వసతి గృహాన్ని పరిశీలించారు. అనంతరంకబ్జాదారులపై మండి పడ్డారు. రెండు గంటలలో ఖాళీ చేయకపోతే తమపై చట్టపరంగా క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే వెంట వచ్చిన కదిరి ఆర్డీఓ వంశీకృష్ణ,తాహసిల్దార్ రవికుమార్, మరి కొంతమంది రెవెన్యూ సిబ్బందికి వెంటనే దీనిని కాలి చేయించాలని ఆదేశించారు. మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయన వెంట ఉన్నారు.





## మంత్రి నిమ్మలని కలిసిన
# వెంకట శివుడు యాదవ్

**పామిడి - సూర్య వాస్తవం :** జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆదివారం అనంతపురం జిల్లా పర్యటనకు విచ్చేసిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ గుత్తి మండలం కొత్తపేట గ్రామం వద్ద స్వాగతం పలికారు. అలాగే గుంతకల్ నియోజకవర్గ పలు సమస్యల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రంగారెడ్డి, తెలుగు యువత సుధాకర్ నాయుడు, మోడల్ స్కూల్ చైర్మన్ పవన్ కుమార్, కదిరప్ప, ధర్మరాజుబీ ఆచారిబీ శేఖర్, టిఎన్ఎస్ఎఫ్ బాల రమేష్,నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులను సందర్శించిన రిటైర్డ్ ఎస్పి



**పామిడి- సూర్య వాస్తవం:** బిసి సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్, విశ్రాంత ఎస్పి షేక్షవాలి విజయవాడలో జరిగిన వరద బాధితుల సహాయక చర్యల్లో 200 కుటుంబాలకు సహాయం చేసిన ఆదివారం బుడమేరు, కొత్తూరు, వెలగలేరు, చిన్న కవులూరు, పెద్ద కవులూరు, శాంతినగర్, తదితర గ్రామాలను సందర్శించి అక్కడ నెలకున్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అక్కడ జరిగిన వరద బాధితులకు సహాయం చేసే గుణమున్న బిసి సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ విశ్రాంత ఎస్పి షేక్షవాలి పలు గ్రామాలను తిరిగిరైతులతో ముఖాముఖి చర్చించి వారికి వరద ప్రమాదాల వల్ల కలిగిన నష్టాలను అడిగి తెలుసుకుని నివారణ చర్యల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ గౌస్ పేరా, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నిమ్మల రామానాయుడును మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్



**అనంతపురం బ్యూరో - సూర్య వాస్తవం :** అనంతపురం జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ.అనంతపురం ఆర్.అండ్.బి అతిథి గృహంలో పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.

## బేవినాహళ్లి గ్రామంలో ఇంటింటికి ఇది మంచి ప్రభుత్వం




**హిందూపురం రూరల్ - సూర్య వాస్తవం:** స్థానిక బేవినాహళ్లి గ్రామ పంచాయతీ సంజీవరాయపల్లి, ఊడుగులపల్లిలో ఉదయం భారత ప్రభుత్వం ద్వారా స్వచ్ఛత హీ సేవ-2024లో భాగంగా స్వభావ్ స్వచ్ఛత-సంస్కార్ స్వచ్ఛత, రాష్ట్ర ప్రభుత్వ ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ శ్రీమతి ఈ. ఆనంద, మాజీ సర్పంచ్ మాలతి ఆనంద, పంచాయతీ కార్యదర్శి గౌరమ్మ, ఎం పీ టీ సీ అశ్విని నాగరాజు, వార్డు సభ్యులు ముత్తన్న, తిప్పన్న, రామకృష్ణ, సీ నాగరాజు బీజేపీ మరియు జనసేన నాయకులు, సచివాలయం సిబ్బంది ప్రారంభించి, కూటమి ప్రభుత్వం ఏర్పాటై 100 రోజుల్లో మెగా డీఎస్సీ, అన్న క్యాంటిన్‌లు, రూ.1000 పెంచి రూ. 7000 చొప్పున 65.18 లక్షలమందికి, ల్యాండ్ టైట్లింగ్ యాక్టు రద్దు చేసి ప్రజల ఆస్తులకు భద్రత, స్థానిక సంస్థలకు రూ. 1452 కోట్లు ఇచ్చి పంచాయతీ లకు ప్రాణం పోసి, మరియు రూ. 1674.47కోట్ల ధాన్యం కొనుగోలు బకాయిలు చెల్లింపు లాంటి సంక్షేమ ప్రగతిని ఇంటింటికి వెళ్లి ప్రజలకు రైతు సేవా కేంద్రం సహాయకులు షైక్ అబ్దుల్ రహీమ్, హరికృష్ణ క్లుప్తంగా అవగాహన కల్పించారు.

# సబ్‌జైలు తనిఖీ చేసిన సీనియర్ సివిల్ జడ్జి



**హిందూపురం టౌన్ - సూర్య వాస్తవం:** హిందూపురంలోని సబ్ జైలును సీనియర్ సివిల్ జడ్జి మానిపాటి శ్రీధర్ శనివారం తనిఖీ చేశారు. ఆయన జైలులోని పరిసరాలను, నేర స్తుల గదులను, జైలులోని సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన నేరస్తులతో మాట్లాడుతూ క్షనికావేశంలో నేరాలు చేసి జైలుకు రావడం వల్ల పనికి మానసిక ఆర్థిక ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందన్నారు. జైలు నుంచి బయటకు వెళ్లిన తర్వాత ప్రశాంత వాతావరణంలో జీవనం సాగించాలని సూచించారు.

# రాష్ట్రాభివృద్ధే సీఎం చంద్రబాబు లక్ష్యం

## -చామలూరు లో "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

**నార్పల- సూర్య వాస్తవం:** వందరోజుల క్రితం అధికారాన్ని చేపట్టిన కూటమి ప్రభుత్వం సీఎం చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో రాష్ట్ర సర్వంతో ముఖాభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న నాయకులని శింగనమల శాసనసభ్యులు బండారు శ్రావణి తెలిపారు.ఆదివారం మండల పరిధిలోని చామలూరు గ్రామంలో ఆదిరం "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ. హాజరయ్యారు.అదేవిధంగా సీసీ రోడ్లు నిర్మాణానికి భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రావణి శ్రీ మాట్లాడుతూ త్వరలోనే నియోజకవర్గ యువత కోసం జాబ్ మేళా ఏర్పాటు చేస్తామని ప్రకటించారు.100 రోజుల పరిపాలన లో కూటమి ప్రభుత్వం ప్రజలకు భరోసా ఇచ్చి,గత వైసీపీ అంధకార పాలన నుండి కూటమి ప్రభుత్వం వెలుగులోకి రాష్ట్రాన్ని తెచ్చిందన్నారు.వచ్చి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు రూ.4,500 కోట్లు మంజూరు చేసి అభివృద్ధి పనులు కు శ్రీకారం చుట్టారన్నారు.వైసిపి పాలన లో గ్రామీణ రహదారుల అధ్వాన్నంగా మారాయి గ్రామాల వారీగా సీసీ రోడ్ల అభివృద్ధి పనులు ప్రారంభించడము జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఆలం నరస నాయుడు, మాజీ ఎంపీపీ ఆకుల అరుణ, మండల ప్రత్యేక అధికారి రామసుబ్బారెడ్డి, తహసిల్దార్



అరుణకుమారి ,ఎంపీడీఓ దివాకర్, సీఐ కౌలుట్లయ్య, టీడీపీ నాయకులు వెంకట నరస నాయుడు,ఆకుల ఆంజనేయులు, కేసి. బాబు, ప్రతాప్ చౌదరి, ఆకుల ప్రసాద్, ఆకుల విజయ్ కుమార్ (బాబు) తెలుగుయువత నాయకుడు చంద్రబాబు, ఆకుల అనిల్, తేజ, పిట్టు రంగారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ తిప్పన్న, కేసేపల్లి మోహన్, గూగుడు ఓబీలేసు, గవ్వల ప్రసాద్, రామా నాయుడు ,రాధాకృష్ణ, నాగభూషణం, ఇస్మాయిల్, ప్రదీప్, జనసేన నాయకులు గంజిగుంట రామకృష్ణ, తుపాకుల విజయ భాస్కర్ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## 100 రోజుల్లోనే
# ప్రభుత్వం విప్లవాత్మక నిర్ణయాలు

## - ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్

**నల్లచెరువు - సూర్య వాస్తవం :**

కూటమి ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే విప్లవాత్మక నిర్ణయాలు తీసుకొని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే విధంగా ముందుకు సాగుతూ ప్రజలకు మేలు చేసే మంచి ప్రభుత్వంగా పేరు తెచ్చుకుంటుందని కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ జరుపుకున్నారు. ఆదివారం మండల కేంద్రంలోని వివర్స్ కాలనీలో మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఆయనకు బాల సంచాలకు ఘన స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు దిగ్విజయంగా పూర్తి చేసుకున్న సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమంతో వందరోజులలో ప్రభుత్వం సాధించిన ప్రగతిని వివరించారు. ఇందులో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టినప్పటి నుండి ఇచ్చిన మాట ప్రకారం వృద్ధులకు వికలాంగులకు వైవిధ్యులకు రూ.3వేలు ఉన్న పెన్షన్ రూ .4వేలకు పెంచి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారన్నారు. నిరుద్యోగ యువతకు ఇచ్చిన మాట ప్రకారం అధికారం చేపట్టిన మొదటి నెల రోజుల్లోనే మెగా డీఎస్సీ విడుదల చేయడం



జరిగిందన్నారు. పేదవారి ఆస్తులను కాజాయాలని ఉద్దేశంతో గత ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుచేసి పేదవాడి ఆస్తులను కాపాడిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. పేదవాడి ఆకలి తీర్చేందుకు ఏర్పాటుచేసిన అన్న క్యాంటీన్లను గత ప్రభుత్వం కూల్చివేసిందన్నారు.వాటిని పున ప్రారంభించి ఐదు రూపాయలకే పేదవారి ఆకలి తీరుస్తున్న ప్రభుత్వం తెదేపదేనన్నారు.

అంతేకాకుండా విజయవాడ వరద బాధితులకు పది రోజుల్లోనే మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాత్రింబవళ్లు కష్టపడి పరిస్థితులు చక్కదిద్దడం జరిగిందన్నారు.గత ప్రభుత్వంలో ఉద్యోగస్తులకు వేతనాలు సరైన సమయానికి అందించక ఎన్ని ఇబ్బందులకు గురి చేసిందో గుర్తు చేశారు.కూటమి ప్రభుత్వంలో ఉద్యోగస్తులకు ఒకటో తారీకు వేతనాలు పడడం విశేషమన్నారు.గత వైసిపి ప్రభుత్వం పంచాయతీలను నిర్వీర్యం చేసిందన్నారు. నేడు కూటమి ప్రభుత్వంలో పంచాయతీలకు నిధులు విడుదల చేయడం జరిగిందన్నారు.జలజీవన్ పథకంలో వైసిపి ప్రభుత్వం 4500 కోట్లు స్కామ్ చేసి ప్రజలకు ఇంటింటికి వేయాల్సిన కుళాయి ఆగిపోయాయని పేర్కొన్నారు. సంక్షోభంలోనూ సంక్షేమాన్ని చూపిస్తున్న మన ప్రభుత్వం మంచి ప్రభుత్వమని కొనియాడారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్తులు కబ్జాలకు గురయ్యాయని వాటిపై చర్యలు తీసుకొని ప్రభుత్వ ఆస్తుల్ని కాపాడాలని రెవెన్యూ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కదిరి ఆర్డీవో వంశీకృష్ణ, మండల తాహసిల్దార్ రవికుమార్,ఎంపీడీవో శకుంతల,ఏపీఎం రవీంద్ర, మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాదలపల్లి అబ్దుల్ ఖాదర్,దాదెం శివారెడ్డి, మాజీ ఎంపీపీ బాబు సాబ్, మాజీ జెడ్పిటిసి నాగభూషణ్ నాయుడు, మాజీ సింగల్ విండో అధ్యక్షుడు అంజినప్ప, నాయకులు అశ్వత్ నాయుడు, లక్ష్మీపతి నాయుడు, మేజర్ పంచాయతీ సర్పంచ్ పంచరత్నమ్మ, ఎంపీటీసీ-2 సోమియా, తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఊరు, దేవాలయ సమస్యలను పరిష్కరిస్తాం



**పామిడి రూరల్- సూర్య వాస్తవం :** ఓబులాపురం దొడ్డ ఓబులేసు స్వామిని, పెద్దమ్మ తల్లిని దర్శించుకున్న ఆర్. ఆర్. రమేష్ దంపతులు

ఆదివారం గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం తన యుడు పామిడి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ఆదేశాల మేరకు పామిడి మండల సమన్వయకర్త ఆర్ ఆర్ రమేష్ పామిడి మండలం ఓబులాపురం గ్రామంలో పర్యటించి పలు సమస్యను గ్రామస్తులను అడిగి తెలుసుకుని గ్రామం లో ప్రసిద్ధిగాంచిన పురాతన ఆలయం దొడ్డ ఓబులేసు స్వామి ఆలయాన్ని సతీసమేతంగా ఆర్ఆర్ రమేష్ సందర్శించి స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు.

అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ ఓబులాపురం గ్రామం లో డ్రైనేజీ సమస్య ఎక్కువగా ఉందని అలాగే గ్రామంలో మసీదుకు కాంపౌండ్ వాల్, పెద్దమ్మ గుడికి బెడ్డింగ్ వేయించాలని, దొడ్డ ఓబులేసు స్వామి గుడికి మైన్ రోడ్డు నుండి రహదారి నిర్మించాలని కోరగా స్పందించి ఆర్ ఆర్ రమేష్ గుమ్మనూరు ఈశ్వర్‌తో చర్చించి మీ సమస్యలు పరిష్కరిస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్య క్రమంలో ఓబులాపురం, దేవరపల్లి గ్రామ టీడీపీ, జనసేన, బీజేపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సమావేశానికి అధికారుల గైర్హాజరు

**- విషయాన్ని సీఎం దృష్టికి తీసుకువెళ్తా**
**- సుగవాసి బాలసుబ్రమణ్యం హెచ్చరిక**

**వీరబల్లి– సూర్యవాస్తవం :** మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో నిర్వహించిన తెలుగు దేశం పార్టీ ముఖ్య సమావేశానికి మండల అధికారులు గైర్హాజరు కావడంతో రాజంపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి సుగవాసి బాలసుబ్రమణ్యం అధికారులపై మండిపడ్డాడు. ముఖ్య సమావేశానికి వీర బల్లి మండలం ఏ అధికారి కూడా రాకపోవడంతో వారిపై తక్షణమే సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకు వెళ్తానని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పెద వీడు సంఘం వాళ్ళ పల్లి గ్రామానికి సంబంధించిన గ్రామాలలో తాగునీటి సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని ఈ విషయాలపై గ్రామాలలో త్రాగునీటి సమస్య ఇబ్బంది లేకుండా వెంటనే స్థానిక నాయకులకు తెలియజేశామన్నారు తాగునీరు, సీసీ రోడ్ల. బస్సు సౌకర్యం పైనే ఎక్కువ ఫిర్యాదు చేశారన్నారు గత ప్రభుత్వంలో సీసీ రోడ్లు లేక ప్రజలు ఇబ్బంది పడే వారిని గ్రామాలలోత్రాగునీటి సమస్యలతో కూడా ఇబ్బంది పడుతున్నారు అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ డిసిసి చైర్మన్ సురేంద్ర రెడ్డి వీరబల్లి తెలుగుదేశం నాయకులు శ్రీధర్ రెడ్డి సానిపాయి సర్పంచ్ ఆంజనేయులు సంగం వాళ్ళ పల్లె సర్పంచి శిబ్యాల రామాంజనేయులు తుమ్మల రమేష్ పలు తెలుగుదేశం కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 3 నుంచి 13 వరకు దసరా ఉత్సవాలు

**- ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఆరవేటి సుబ్బారావు**
**- శరన్నవరాత్రుల పుస్తకావిష్కరణ చేసిన సభ్యులు**



**దువ్వూరు– సూర్య వాస్తవం :**
దువ్వూరు మండల కేంద్రంలోని శ్రీ వాసవి మరకత కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు శరన్నవరాత్రులు పుస్తకావిష్కరణ చేశారు. ఆదివారం స్థానిక అమ్మవారి శాలలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఆరవేటి సుబ్బారావు అధ్యక్షతన దసరా ఉత్సవాల సందర్భంగా పుస్తకా విష్కరణ చేశారు. అక్టోబర్ 3వ తేదీ నుంచి 13వ తేది వరకు శరన్నవరాత్రులు ఉత్సవాలు జరుగుతున్నట్లు ఆర్యవైశ్య అధ్యక్షులు ఆరవేటి సుబ్బారావు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలలోని ఆర్యవైశ్య కుటుంబ సభ్యులతో పాటు, ప్రజలు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించవలసిందిగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు లింగం పట్టాభి రామయ్య,వైస్ ప్రెసిడెంట్ యాదాల రామకృష్ణ,సెక్రటరీ దేవతి రామయ్య, ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## అన్నదానం

**కడప– సూర్య వాస్తవం ప్రతినిధి:**
ప్రపంచ మానవాళి ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సూచించిన మార్గంలో నడిచి పుణ్యకార్యాలు చేయాలని కడప మాజీ డిప్యూటీ మేయర్ ఆరిపుల్లా పేర్కొన్నారు. మిలాద్ ఉన్ నబీ సందర్భంగా కడప నగరంలోని 28వ డివిజన్లో గాజుల వీధిలో పఠాన్ అల్లా బకాష్ ఆధ్వర్యంలో బార్ మీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరిఫ్ మాట్లాడుతూ ముస్లింలు తమ వంతుగా పేదలకు సహాయపడుతూ వారి కష్టసుఖాలలో ఉండాలని ప్రవక్త బోధించారన్నారు పేద ప్రజలకు ధనవంతులుగా ఉండేవారు తమ వంతుగా ఎప్పుడు సహాయపడుతూ ఉండాలన్నారు. అలాగే ప్రవక్త సూచించిన మార్గంలో నడిచి పుణ్యకార్యాలు చేపట్టాలని ఆయన సూచించారు. ప్రవక్త సూచించిన మార్గంలో నడవాలని ఆయన తెలిపారు. మౌల్వి న్యామతుల్లా, బి.అబ్దుల్లా, మొహమ్మద్ అలీ, సాదక్, షామీర్ తదితరులు పాల్గొన్నారు.



# అవినీతి రహిత పరిపాలన అందిస్తాం

**- గ్రామాలలో సమస్యలు వెంటనే పరిష్కరిస్తున్నాం**
**- రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జి సుగవాసి బాలసుబ్రమణ్యం**



**వీరబల్లి– సూర్యవాస్తవం :** రాష్ట్రంలో అవినీతి రహిత పాలన అందిస్తామని రాజంపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి సుగవాసి బాలసుబ్రమణ్యం అన్నారు ఆదివారం సంగం వానపల్లి పంచాయతీ పెదవీడు రెడ్డివారిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలోని తెలుగుదేశం పార్టీ ముఖ్య సమావేశానికి ముఖ్య అతిథులుగా బాలసుబ్రమణ్యం పాల్గొన్నారు అనంతరం ఆయన సమావేశంలో మాట్లాడుతూ 100 రోజుల పరిపాలన మీ పరిస్థితి ఏమిటి మీరు ఎదుర్కొంటూ ఉండే బాధలేమిటి గత ప్రభుత్వంలో మీరెదురు కొన్న బాధలు ఈ ప్రభుత్వంలో తీరిపోయే విధంగా యంత్రాంగం నడుస్తా ఉందా లేదా అదే రీతిలో ఉందా ఎక్కడెక్కడ సమస్యలు తీరుతున్నాయా మిమల్ని ఎవరన్నా అధికారులు గ్రామాలకు వచ్చి విచారిస్తున్నారా దానికి సంబంధించి ఈ సమావేశంలో చర్చించుకొని మీ గ్రామాల్లో ఉండే సమస్యలు గుర్తించి అధికారుల ద్వారా ఆ సమస్యలను లేకుండా చేయడమే ప్రభుత్వం ముఖ్య ఉద్దేశ్యం అందుకే ఈ సభలు నిర్వహించామన్నారు. నాయకులు అధికారులు కుమ్మక్కై పోయారు. అందరూ కలిసి ఊర్లు పంచుకున్నట్లు చంద్రన్న పరిపాలనలో మనం మార్పు కోరే తీసుకువచ్చిన ఈ ప్రభుత్వంలో లోటుపాట్లు ఉంటే మనమందరం కలిసి చంద్రన్నకు తెలియజేస్తాం చంద్రన్నకు తెలియజేసి మన సమస్యలు పరిష్కారం చేసుకుందాం ప్రభుత్వం తరఫున ఇండ్లు శాంక్షన్ చేయించి ఇచ్చినా పోయిన ప్రభుత్వంలో ఇంటి నిర్మాణాలు శాంక్షన్ చేయిస్తే భార్య నగలు కూడా బ్యాంకులో పెట్టి కట్టిన ఎళ్ళకే బిల్లులు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు గ్రామాలలో ఇల్లు కట్టుకోవాలంటే ప్రభుత్వం చెప్పింది మీ గ్రామాలలో ఎద్దుల బండి ద్వారా ఇసుక తోలుకో వస్తున్న అన్నారు .

రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గంలో ఆర్ బుడుగుంట పల్లెలో ప్రభుత్వం ఇసుక రీచ్ ప్రవేశపెట్టిందిఅన్నారు. తెలుగుదేశం పార్టీకి సంబంధించిన వాళ్ల మీద ఎవరైనా అక్రమాలు చేసినట్లు ఆరోపణలు వచ్చింటే కూడా దానిమీద విచారణకు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం సిద్ధంగా ఉంది అటువంటి ఆరోపణలు ఏమైనా ఉంటే తెలియజేయండి అని చెప్పి నేను మీ అందరిని కోరుకుంటాను అన్నారు ఏమన్నా మీకు ఇసుక ఇక్కడికి రావాలంటే ఎన్ని ఒక ట్రాక్టర్ ఇసుక ఎన్ని వేల రూపాయలు నిర్మాణ కార్మికులు ఈ ఇసుక మీద ఆధారపడి బ్రతికే వాళ్ళు ఎంతమంది ఉంటారు వాళ్లకి ఎవరెవరికి అన్యాయం జరుగుతోంది లేదా అలా పేరుకొని ఉండాయి రాజంపేట పట్టణంలోగానే సుండుపల్లెలో గాని ఇసుక మీద ఆధారపడిన పవన కార్మిక భావన కార్మికుల కుటుంబాలు పవన నిర్మాణ కార్మికుల కుటుంబాలు చాలా ఉన్నాయి వాళ్ళందరూ ఇసుక మీద ఆధారపడి బతుకుతా ఉండాలి అందరికీ ప్రభుత్వ ఆదేశం ప్రకారంగా అమలు జరిగే మీకందరికీ ఉచిత ఇసుక అందుతా ఉంటే మనం ఆ ప్రకారం ఎక్కడైనా అక్రమాలు జరుగుతా ఉంటే ఏ పార్టీ నాయకులైనా సరే మనం చంద్రన్న పరిపాలన దృష్టికి తీసుకుపోవాల్సిన అవసరం కోసమే ఈ సభలో ప్రవేశపెట్టబడిన అని చెప్పి మీకు సవినయంగా నేను తెలియజేసుకుంటున్నాను కార్యకర్తలకు ఎన్నో బాధలు పడ్డారు మన పార్టీలో ఎప్పుడు లేరు తెలుగుదేశం ప్రభుత్వం ప్రజలకు స్వచ్ఛమైన పరిపాలనందించడానికి అవినీతి రహిత పరిపాలనందించడానికి రామారావు ఆయానించే చంద్రబాబున్యాయం వరకు పరి పాలనను మెరుగుపరచుకుంటూ పోయింది ఎటువంటి నాయకుడు పార్టీలో ధర్నా పార్టీ సిద్ధాంతాల ప్రకారం నడుచుకోవాల్సిందే పార్టీ సిద్ధాంతం అవినీతి రహిత ప్రభుత్వాన్నే పరిపాలనను ప్రజలకు అందించడమే అందుకు విరుద్ధంగా ఎవరైనా నాయకులు వివరిస్తూ ఉంటే కార్యకర్తలు గాని మహిళలు గాని ప్రజలు గాని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయే దానికే ఈ సభలు ఏర్పాటు చేయబడినయని మీకందరికీ తెలియజేసుకుంటున్నాను వీరబల్లి మండలంలో ఉండే తెలుగుదేశం పార్టీ కార్యకర్తలంతా తీసుకొని పరిపాలనను మెరుగుపరిచే దానికి స్వచ్ఛమైన పరిపాలన అందించడానికి మీ అందరికీ తోడుగా ఉంటారని తెలిపారు. తెలియజేసుకుంటూ వీళ్ళ నాయకులే ఈ మాదిరి చేస్తున్నారు కదా అని మీరు ఏ మాత్రం ఆలోచించండి మేము స్వచ్ఛమైన పరిపాలన అందించడానికి అవినీతి రహిత పరిపాలన అందించడానికి మన యువ నాయకులు మన ముఖ్యమంత్రి అందరికీ ఒకే పందాలు మన కూటమి ప్రభుత్వం నడపాలని ఒక కృపా నిశ్చయంతో ఈ ప్రభుత్వం ఏర్పాటయింది మీ అందరి సహకారంతో రాష్ట్ర ప్రజల సహకారంతో ఈ మన పార్టీ గెలుపు కోసం మన పార్టీ విజయం కోసం పార్టీలలో ఎవరినైనా చేర్చుకున్నాం జనసేన పార్టీలో పొత్తు బలహీన వర్గాలకు ఎస్సీ ఎస్టీ వర్గాలకు ఎక్కడైనా అన్యాయం జరిగితే తెలుగుదేశం ప్రభుత్వం తెలుగుదేశం పరిపాలన ఏమాత్రం ఒప్పుకోదని తెలిపారు.

ఆ విధమైన సమస్యలు ఏమున్న మీరందరూ దయచేసి ఈ వారం రోజుల్లో పార్టీ నాయకత్వం మీ మీ గ్రామాల్లో ఉండే తెలుగుదేశం పార్టీ మంచి పరిపాలన విధంగా ఇక్కడ తప్పులు జరుగుతున్నాయి ఇక్కడ ప్రజల జరుగుతోంది ఇక్కడ కార్యకర్తలకు అన్యాయం జరుగుతోంది అనే విషయాలు మీరందరూ ఈ వారం రోజులపాటు జరిగే ఈ కార్యక్రమాల్లో తెలియజేసి మన చంద్రన్న ప్రభుత్వం దృష్టికి మన కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి రాబోయే నాలుగు సంవత్సరాల తొమ్మిది నెలల పరిపాలనలో ప్రజలకు మెరుగైన ప్రభుత్వం ఇవ్వడానికి మనమంతా కృతనిశ్చయంతో ఉండాలని ఏ పార్టీ నాయకుడిని తెలుగుదేశం ప్రభుత్వం కూటమి ప్రభుత్వం ఉపేక్షించే ప్రసక్తే లేదని ప్రజలకు స్వచ్ఛమైన పరిపాలన అందించడానికి మేమంతా మీకు తోడుగా ఉంటామని ప్రజలందరికీ ముఖ్యంగా మహిళలకు తెలియజేయడమైనది అన్నారు గ్రామాల్లో సమస్యలు వెంటనే పరిష్కరిస్తామని ఆయన ఈ కార్యక్రమంలో శ్రీధర్ రెడ్డి జయచంద్రారెడ్డి పద్మనాభ రెడ్డి సంఘం వాళ్ళ పల్లె సర్పంచి ఆంజనేయులు, సానిపాయి సర్పంచి నేతి ఆంజనేయులు, మండల తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అందరికీ సంక్షేమ పథకాలు అందడమే లక్ష్యం

**- కానగూడూరు, జిల్లెల్ల, పెద్దజొన్నవరం గ్రామాలలో ఇది మంచి ప్రభుత్వం**
**- ఎంపీడీవో శివప్రసాద్, ఏపీవో వసంత కుమార్**





**దువ్వూరు– సూర్య వాస్తవం :** అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందివ్వడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని మండల అభివృద్ధి అధికారి శివప్రసాద్ ఉపాధి హామీ ఎపిఓ వసంత కుమార్ లు పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని కాన గూడూరు, పెద్ద జొన్నవరం, జిల్లెల్ల గ్రామ పంచాయతీలలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంనిర్వహించారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి శివప్రసాద్ ఉపాధి హామీ ఎపిఓ వసంత కుమార్ లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 100 రోజుల పరిపాలనలో ప్రజలకు ఎన్నో మంచి కార్యక్రమాలు చేసిందని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, వృద్ధులకు, వికలాంగులకు, వితంతువు లకు ఒంటరి మహిళలకు, పెన్షన్లు 1 తేదీన జమ అయ్యే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. టిడిపి నాయకులు, నల్లదిమ్మ రెడ్డి గారి వెంకటేశ్వర రెడ్డి, తెలుగు యువత జిల్లా కార్యదర్శి తోట శేషయ్య రాయల్, జి కృష్ణారెడ్డి, తెలుగు యువత మండల అధ్యక్షులు ఎన్. రాజశేఖర్రెడ్డి లు మాట్లాడుతూ మా కూటమి ప్రభుత్వంలో ప్రజాసంక్షేమ పథకాలు చెప్పిన వాగ్దానం మేరకు అమలు చేస్తుంద న్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిరంతరం ప్రజా సమస్యలపై కష్టపడుతూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళు తున్నారని తెలిపారు. కార్యక్రమంలో మండల పరిపాల నాధికారి నాగేంద్రబాబు, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, విఆర్ఓ, సచివాలయ సిబ్బంది. టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల సమస్యల పరిష్కారానికి అన్ని మేనేజ్‌మెంట్లు సంఘటితం కావాలి



**మైదుకూరు – సూర్య వాస్తవం:** మైదుకూరు నియోజకవర్గం ప్రైవేటు పాఠశాల యాజమాన్య సంఘం ఆధ్వర్యంలో మైదుకూరు లోని శ్రీ వాసవి హై స్కూల్లో సెప్టెంబర్ 22వ తేదీన ఉదయం 11 గంటలకు సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మైదుకూరు నియోజకవర్గం పరిధిలోని 24 పాఠశాలల అధినేతలు పాల్గొని ప్రైవేట్ పాఠశాలలు నేడు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై చర్చించారు. ఈ సమస్యలను ఎదుర్కొనుటకు పాఠశాలల మేనేజ్మెంట్ అందరూ సంఘటితం కావలెనని నిర్ణయించి నూతన కార్యవర్గం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం యందు నూతనంగా ఎన్నిక కాబడిన కార్యవర్గ సభ్యులను హాజరైన సభ్యులందరూ హర్షద్వానముల ద్వారా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికైన కార్యవర్గం సభ్యులు అధ్యక్షులుగా డి వేణుగోపాల్ రెడ్డి గాయత్రీ హై స్కూల్, టి.వెంకటేశ్వర్లు టీవీఎస్ ఎం స్కూల్, పి వసుంధర దేవి శారదా స్కూల్. సలహాదారులుగా ఇవి రమణారెడ్డి వరుణ్ హై స్కూల్, అధ్యక్షులుగా శ్రీ డాక్టర్ టి సుధాకర్ రెడ్డి రెయిన్బో స్కూల్, జనరల్ సెక్రెటరీగా శ్రీ బి నాగేశ్వర్ రెడ్డి శ్రీస్వామి వివేకానంద విద్యానికేతన్, ట్రెజరర్ గా శ్రీ ఏ ఆంజనేయులు శివ చైతన్య హై స్కూల్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా టీ సాయి ఓబుల్ రెడ్డి శ్రీ సాయి స్కూల్, శ్రీ బి రామకృష్ణారెడ్డి శ్రీ వాసవి స్కూల్, ఉపాధ్యక్షులుగా ఎం రామ్మోహన్ రెడ్డి శంకరాచార్య హై స్కూల్, శ్రీ ఎం గురుస్వామి యాదవ్ లిఖిత హై స్కూల్, ఉప కార్యదర్శులుగా ఎం ఎస్ మహబూబ్ బాషా సాయి కృపా స్కూల్, శ్రీమతి ఎస్ రాజేశ్వరి సాయి తేజ హై స్కూల్, ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యవర్గ సభ్యులు రెండు సంవత్సరాలు పదవి కాలం ఉంటుందని అధ్యక్షులవారు తెలియజేశారు.

### గాండ్లకుల ఉత్తమ ఉపాధ్యాయ

# అవార్డు గ్రహీతలకు అభినందనలు

## - రాష్ట్ర ఏజిటీయూపీఎస్ఎస్ నాయకులు



**చిత్తూరు- సూర్య వాస్తవం:** గాండ్ల కులస్థులలో ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తింపు పొంది అవార్డులు, పురస్కారాలు అందుకున్న వారందరికీ ఏజిటియూపిఎస్ఎస్ తరఫున ప్రత్యేక ధన్యవాదములు అని... గాండ్ల ఉద్యోగుల, ఉపాధ్యాయులను బలోపేతం చేసుకోవడం ఉద్యోగులందరి భాధ్యత అని రాష్ట్ర అధ్యక్షులు వాకాటి హరి కృష్ణ, గౌరవ అధ్యక్షులు రెడ్డి రమేష్, కోశాధికారి అర్కాట్ హేమాద్రిలు తెలిపారు. చిత్తూరు నగరం జై - హింద్ పాఠశాలలో జరిగిన ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాల సంబరాల కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై పై విధంగా ప్రసంగించారు. కుల ఉద్యోగులు, ఉపాధ్యాయులు అందరూ సంఘటితమై కులానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎజీటియుపి ఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు ఏ.ఆర్.కుమార్, ప్రధాన కార్యదర్శి మోహన్ సెట్టి, కోశాధికారి బాలసుబ్రమణ్యం లు మాట్లాడుతూ.... గాండ్ల కులస్తుల ఐక్యత, పటిష్టం చేసుకోవడం చాలా అవసరమని అన్నారు. చిత్తూరు జిల్లాలో గాండ్ల ఉద్యోగులని ఏకం చేసి ఉద్యోగుల సంక్షేమానికి సంఘం చేయూతగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయినిలుగా ఆర్.రమ (పలమనేరు), వి.ఎస్.నందిని (చిత్తూరు), కె.భాగ్య లక్ష్మి (జి.డీ.నెల్లూరు), ఉత్తమ ఉపాధ్యాయులుగా వి.నారాయణ మూర్తి, (కుప్పం), వి.లక్ష్మీపతి (జి.డీ.నెల్లూరు), మంజు నాథ్ (పుంగనూరు), లకు మొమెంటో, ప్రశంసా పత్రాలు, దూషాలువలతో సత్కరించారు. ఇంకనూ కుల ఉద్యోగుల పెద్దలు కాణీపాకం ఏకాంబరం, అవార్డు గ్రహీతలు, ఉద్యోగులు, ఉపాధ్యాయినిలు అధిక సంఖ్యలో పాల్గొని సంఘం అభివృద్ధికి అనేక సూచనలు, సలహాలు ఇచ్చారు.

# డాక్టరేట్‌తో బాధ్యతలు మరింత పెరిగాయి

## - ఏపీ 4వ తరగతి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్యం



**చిత్తూరు- సూర్య వాస్తవం :** గౌరవ డాక్టరేట్ అందుకోవడంతో తనపై బాధ్యతలు మరింత పెరిగాయని చిత్తూరు నగరంలోని కమర్షియల్ టాక్స్ కార్యాలయంలో పనిచేస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాలుగో తరగతి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్యం తెలిపారు. హర్యానా రాష్ట్రంలోని ఎంబీఆర్ యూనివర్సిటీ ద్వారా ఇటీవల గౌరవ డాక్టరేట్ పొందిన ఏపీ నాలుగవ తరగతి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సుబ్రమణ్యంను స్థానిక నాలుగో తరగతి సంఘ కార్యాలయంలో పలువురు నాలుగో తరగతి ఉద్యోగులు ఆదివారం మధ్యాహ్నం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సుబ్రమణ్యం విలేకరులతో మాట్లాడుతూ... డిల్లిలోని యూనివర్సిటీ సెనెట్ హాల్ లో హర్యానాకు చెందిన ఎంబీఆర్ యూనివర్సిటీ రిజిస్టర్ భాటియా, హర్యానా రాష్ట్ర జువైనల్ కోర్ట్ జస్టిస్ విక్రమ్ సింగ్ యాత్రి, ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ సుందర్ చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్ అందుకోవడం జరిగిందన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి నలుగురు సంబంధిత డాక్టరేట్ కు ఎంపికవగా, అందులో ఆంధ్ర రాష్ట్రం నుంచి తన ఒక్కరిని మాత్రమే ఎంపిక చేయడం సంతోషంగా ఉందన్నారు. గత 20 సంవత్సరాలుగా 4 వ తరగతి ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకుడిగా ఉద్యోగులకు సేవ చేయడమే కాకుండా, కరోనా సమయంలో పేద, బడుగు, బలహీన వర్గాల వారికి ఇతోధికంగా చేసిన సేవలను గుర్తించి తనకు సోషల్ సర్వీస్ అండ్ ట్రేడ్ యూనియన్ లీడర్ షిప్ కింద గౌరవ డాక్టరేట్ అవార్డును ప్రధానం చేశారన్నారు. తనకు డాక్టరేట్ అవార్డు వచ్చేందుకు అన్ని విధాలుగా సహకరించిన చిత్తూరు నగరం టాప్ లైన్ లోని గుండాలమ్మ ఆలయ చైర్మన్, విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు లయన్ మురుగేషన్ తదితరులకు ఆయన ఆ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఉన్నతమైన గౌరవ డాక్టరేట్ అందుకున్న తాను ఇకపై సైతం సేవా కార్యక్రమాలను కొనసాగిస్తానని సుబ్రహ్మణ్యం స్పష్టం చేశారు. కాగా ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు, నాలుగో తరగతి ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# షార్ట్ సర్క్యూట్ కాకుండా చర్యలు

## - విద్యుత్ శాఖకు కృతజ్ఞతలు తెలిపిన గుండ్ల కట్టమంచి గ్రామస్తులు



**బంగారుపాళ్యం - సూర్య వాస్తవం:**

చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలం గుండ్ల కట్టమంచి గ్రామస్తులు విద్యుత్ శాఖకు ఆదివారం కృతజ్ఞతలు తెలియజేశారు. తమ గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల గత నాలుగు రోజుల క్రితం ఇద్దరు చనిపోవడం జరిగిందని, తిరిగి శనివారం సాయంత్రం గ్రామంలో విద్యుత్ షాక్ సర్క్యూట్ ప్రవేశించడంతో గ్రామస్తులు భయాందోళనకు గురయ్యారు. ఈ విషయంలో విద్యుత్ శాఖ నిర్లక్ష్యం వహించడంతో శనివారం గుండ్లకట్టమంచి గ్రామస్తులు రోడ్డుపై బైఠాయించి రాత్రి 7:30 నుంచి 9:00 వరకు ధర్నా నిర్వహించారు. విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ వల్ల ఐదు మంది స్పృహ కోల్పోవడంతో భయాందోళనకు గురైన గ్రామస్తులు రోడ్డుపై బైఠాయించక తప్పలేదు. తమకు ఈ విషయంలో రాజకీయ నాయకులు కూడా ఎవరు సహకరించకపోవడంతో విద్యుత్ శాఖను నిలదీయాల్సి వచ్చిందని గ్రామస్తులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న విద్యుత్ శాఖ చిత్తూరు ఏడి కొండయ్య తమ సిబ్బందితో ఆదివారం ట్రాన్స్‌ఫర్‌ను మార్చి వేరే ప్రదేశంలో ఉంచి గ్రామస్తులకు ఇకపై కరెంటు షార్ట్ సర్క్యూట్ కాకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు. చనిపోయిన ఇద్దరికీ తమ శాఖ నుండి సహాయ సహకారాలు అందిస్తామని ఏడి కొండయ్య తెలిపారు. దీనిపై గ్రామస్తులు విద్యుత్ శాఖకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## కృషి విజ్ఞాన కేంద్రానికి దారి ఏర్పాటు



**శాంతిపురం- సూర్య వాస్తవం :** కుప్పం నియోజకవర్గంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చెరువుతో రైతుల పాలిట సంజీవనిగా మారనున్న కృషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటు కు తొలి అడుగు పడింది. శాంతిపురం మండల పరిధిలోని కర్లగట్ట పంచాయతీ లో కృషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటుకు నేతలు శ్రీకారం చుట్టారు. కుప్పం నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు ఈ ప్రాంతం అందరికీ అనువైనది, దీంతో చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ కుప్పం కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్, కుప్పం సమన్వయ కమిటీ చైర్మన్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, కుప్పం నియోజకవర్గ ఇంచార్జ్ పి.ఎస్ మునిరత్నం స్థలాన్ని గతంలో పరిశీలించారు. ఈ కృషి విజ్ఞాన కేంద్ర ఏర్పాటు కు స్థానిక నేతలు ఆదివారం భూమి పూజచేసశారు. ఈ సందర్భంగా తొలుత జెసిబి సహాయంతో కంచర్ల శ్రీకాంత్ దారి పనుల ప్రారంభానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు విశ్వనాథ నాయుడు,మాజీ ఎంపీపీ ఉదయ్ కుమార్, మాజీ మండల అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ చంద్ర,యూనిట్ ఇన్చార్జ్ ఆర్. ఎస్.మణి, మాజీ ఏఎంసి సభ్యుడు నాగరాజు, మండల తెలుగుదేశం పార్టీ కార్యదర్శి పి.వి నాగరాజు, కుమార్,జయరాజ్, బసవరాజ్,మురళి మరియు మండల నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్



**కుప్పం- సూర్య వాస్తవం :** చిత్తూరు జిల్లా పలమనేరులో వివాహనికి హాజరై నూతన వధూవరులను తూర్పు రాయలసీమ పట్టభద్రుల శాసనమండలి సభ్యులు డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ఆశీర్వదించారు. ఈ వివాహ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కుప్పం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పిఎస్ మునిరత్నం, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాస్, మాజీ ఏఎంసి చైర్మన్ సత్యేంద్ర శేఖర్, కౌన్సిలర్లు జిమ్ దాము, జాకీర్, మాజీ ఎంపిటిసి ఉమాపతి, టీడీపీ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు అనసూయ, టిడిపి నేతలు బాలు తదితరులు పాల్గొన్నారు.

## పిఎంఈజిపిను సద్వినియోగం చేసుకోండి

### - 26న జిల్లా స్థాయి అవగాహన కార్యక్రమం జిల్లా కలెక్టర్



**చిత్తూరు- సూర్య వాస్తవం :** ప్రధానమంత్రి ఉపాధి కల్పనా (పీఎంఈజిపి) అర్హులైన వారు సద్వినియోగం చేసు కోవాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదివారం ఒక ప్రక్రియలో తెలిపారు. ఈ నెల 26న ఈ పథకము నకు సంబంధించి జిల్లా స్థాయిలో అవగాహన కార్యక్రమ నిర్వహణ డిఆర్డిఏ సమావేశపు మందిరం నందు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ అవగాహన సదస్సు నందు ప్రధానమంత్రి ఉపాధి కల్పనా పథకం ద్వారా లబ్ధి పొందేందుకు దరఖాస్తు విధానం, సబ్సిడీ, అర్హత గల యూనిట్ల వివరాలు సంబంధింత అంశాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించడం జరుగుతుందని ఈ పథకం ద్వారా లబ్ధి పొందాలనుకునే వారు ఆసక్తి వున్న వారు అవగాహన సదస్సులో పాల్గొని వారి సందేహాలను నివృత్తి చేసుకోగలరని కలెక్టర్ ప్రకటనలో తెలిపారు.

## మద్యం తాగి వాహనాలు నడిపిన 16 మందికి జరిమానా



**చిత్తూరు- సూర్య వాస్తవం:** జిల్లా ఎస్పీ వి.ఎన్ మణికంఠ చందోలు, ఐపీఎస్ ఆదేశాల మేరకు చిత్తూరు సబ్ డివిజన్ డి.ఎస్పీ టి.సాయినాథ్ ఆధ్వర్యంలో చిత్తూరు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నిత్య బాబు వాహన తనిఖీ చేస్తున్న సమయంలో మద్యం తాగి వాహనాలు నడుపుతూ 16 మంది పట్టుబడ్డారు. వీరిని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టులో నిన్నటి రోజు ఉదయం ప్రవేశపెట్టగా జడ్జ్ శ్రీమతి ఉమా దేవి వాహనదారులకు ఒక్కొక్కరికి పదివేల రూపాయలు చొప్పున మొత్తం రూ.1,60,000ల ఫైన్ విధించారు. ఈ 9 నెలల వ్యవధిలో చిత్తూరు ట్రాఫిక్ పోలీసులు మద్యం సేవించి వాహనాలు నడిపిన 322 మందికి సుమారు 27 లక్షల రూపాయల ఫైన్ విధించారు. రోడ్డు భద్రత నియమాలను పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యతని, జిల్లా లోని ప్రతి ఒక్కరు రోడ్డు నియమాలను తప్పక పాటించాలని లేదా భారీ జరిమానాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నిత్యబాబు తెలిపారు. మద్యం తాగి వాహనం నడపడం అత్యంత ప్రమాదకరం, ఇది మీ ప్రాణాలకు, ఇతరుల ప్రాణాలకు ప్రమాదం కలిగిస్తుందన్నారు. మద్యం తాగి వ్యక్తి డ్రైవింగ్ చేయడం పై సెక్షన్ 185 క్రింద మొదటి సారి నేరం చేస్తే రూ. 10,000 జరిమానా, లేదా 6 నెలల జైలు శిక్ష, లేదా రెండును విధించవచ్చు, రెండవ సారి నేరం చేస్తే రూ.15,000 లేదా 3 సం.ల జైలు శిక్ష, లేదా రెండును విధించవచ్చునని కావున వాహనం నడిపే సమయంలో వాహనదారులు రోడ్డు భద్రతా మరియు రహదారి నిభందనలు తప్పక పాటించి ప్రమాదాలు, జరిమానాలు, శిక్షలకు గురి కాకుండా ఉండాలని ఇన్‌స్పెక్టర్ కోరారు.

## మండల సమాఖ్య అధ్యక్షురాలిగా శ్యామల



**శాంతిపురం - సూర్య వాస్తవం:**

స్థానిక వెలుగు కార్యాలయంలో మండల సమాఖ్య సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మండల సమాఖ్య ఎన్నికలలో పొదుపు సంఘాల వివో లీడర్లు శ్యామలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో డ్వాక్రా సంఘాల లీడర్లు మహిళలు పాల్గొన్నారు. ఏకగ్రీవంగా ఎన్నికైన శ్యామలను స్థానిక నేతలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు విశ్వనాథ నాయుడు, మాజీ వైస్ ఎంపీపీ ఉదయ్ కుమార్, మాజీ మండల అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, మాజీ ఏఎంసీ నాగరాజు, సింగిరి శ్రీనివాసులు, మండల కార్యదర్శి నాగరాజు, ఆర్. ఎస్.మణి, స్థానిక నేతలు ఆమెను అభినందించారు.

## నేడు సాంబయ్యకండిగలో "ఇది మంచి ప్రభుత్వం"

**చిత్తూరు- సూర్య వాస్తవం :** రాష్ట్ర ప్రభుత్వం వందరోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా సాధించిన పాలనా ప్రగతిని గుర్తుచేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమాన్ని సోమవారం నగరపాలక పరిధిలో సాంబయ్యకండిగలో నిర్వహించనున్నట్లు కమిషనర్ పి. నరసింహ ప్రసాద్ తెలిపారు. సాంబయ్య కండ్రిగ 5వ వార్డు సచివాలయం ఆవరణలో మధ్యాహ్నం 1.30గం నిర్వహించే కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు.

## పితృపక్షాలలో సీనియర్ ఎన్టీఆర్‌ల చిత్రపటానికి పిండ ప్రదానం

**శాంతిపురం- సూర్య వాస్తవం:**

సెప్టెంబర్ మాసంలో అమావాస్య నుండి 15 రోజుల వరకు పితృపక్షాలు నిర్వహిస్తారు. ప్రతి కుటుంబంలో ఎవరైనా చనిపోతే వారికి పున్నామ నరకం నుండి విముక్తి కలిగి వారి ఆత్మ ప్రశాంతంగా ఉండాలని వారికి పిండాలు పెట్టి చనిపోయిన వారి వ్యక్తులకు ఇష్టమైన వస్తువులు పిండి పదార్థాలు, ఇష్టంగా భుజించే ఆహారాలను నైవేద్యంగా పెట్టి పూజిస్తారు. ఈ క్రమంలో శాంతిపురం మండలం రాళ్ళబూదుగూరు గ్రామంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు చిత్రపటాన్ని పెట్టి వారి కుటుంబ సభ్యులుగా భావించి పిండ ప్రదానం చేశారు, నందమూరి తారక రామారావు మరణించినా ప్రతి మనిషి మనసులో చెరగని ముద్ర వేసుకున్నారని చెప్పడానికి ఇది ఒక ఉదాహరణ



# డ్యాన్స్ మీదున్న ఆసక్తి వల్లే గిన్నీస్ రికార్డ్

## టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి




**హైదరాబాద్ -సూర్య వాస్తవం:** టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం పొందిన తెలిసిందే. డ్యాన్సుల్లో గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించుకున్న తొలి నటుడిగా చిరంజీవి అరుదైన రికార్డు నెలకొల్పారు. అందుకు సంబంధించిన ఈవెంట్‌లో బాలీవుడ్ స్టార్ హీరో అమీర్ ఖాన్ చేతుల మీదుగా చిరంజీవి (యాక్టర్/డ్యాన్సర్)అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ.. డ్యాన్స్‌కు సంబంధించిన ఆసక్తికర విషయాలు అందరితో షేర్ చేసుకున్నారు. నేను ఊహించనిది ఈ ఈవెంట్ ఇంత గ్లామర్‌గా మెమెరబుల్‌గా ఉందంటే కారణం నా మిత్రుడు అమీర్‌ఖాన్. ధన్యవాదాలు. గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ నేనెప్పుడూ ఊహించనిది. గిన్నీస్ బుక్‌కు మనకు ఏం సంబంధమనే ఆలోచన ఉంటుంది కదా సహజంగా.. నాకలాంటి ఆలోచన ఏం లేదు. అలాంటిది.. ఎదురుచూడనట్వంటి గొప్ప గౌరవం ఇవాళ నా సినీ ప్రస్థానంలో తారసపడినందుకు ఆ భగవంతుడికి.. దానికి కారణభూతులైన నా దర్శకనిర్మాతలు, అభిమానులకు ఎప్పుడు రుణపడి ఉంటానన్నారు. నాకు నటన కంటే కూడా డ్యాన్స్ మీదున్న ఆసక్తి ఈ రోజు ఈ అవార్డ్ వచ్చేలా చేసిందా అని నాకనిపిస్తుంటుంది. ఎందుకంటే నేను నటనకు శ్రీకారం చుట్టేకంటే ముందు డ్యాన్స్‌కు ఓనమాలు దిద్దానేమోననిపిస్తూ ఉంటుంది. నా చిన్నప్పుడు మా చుట్టూన్నవాళ్లను ఎంటర్‌టైన్ చేయడం కోసం అప్పట్లో ఉండే వివిధ భారతి, రేడియో సిలోన్ (శ్రీలంక రేడియో స్టేషన్ ) కానీ.. వీటిలో వచ్చే తెలుగు పాటలు మాకు ఇన్‌స్పిరేషన్ అని తెలిపారు. అప్పట్లో ఆర్థికంగా గ్రామ్‌ఫోన్, టేప్ రికార్డర్ కానీ ఉండే పరిస్థితి లేదు. ఒక్కోసారి రేడియోలో పాటలు ఎప్పుడొస్తాయని అందరూ ఎదురుచూసేవారు. రాగానే శంకర్ బాబును పిలవండి.. డ్యాన్స్ చేస్తాడు.. మనల్ని అలరిస్తాడని వాళ్లంతా ఉత్సాహంగా ఉంటే.. నేను ప్రోత్సాహంగా తీసుకొని డ్యాన్స్ చేస్తుండేవాడినంటూ తన జ్ఞాపకాలను చిరంజీవి గుర్తుచేసుకున్నారు.






**చిరంజీవికి సీఎం రేవంత్ అభినందనలు**

మెగాస్టార్ చిరంజీవికి గిన్నిస్ బుక్ రికార్డ్స్‌లో చోటు దక్కడం గర్వించదగ్గ విషయమని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా ఆయనకు అభినందనలు తెలియజేశారు. మరో వైపు చిరంజీవికి కంగ్రాట్స్ చెబుతూ మెగా మానులు పోస్టులు చేస్తున్నారు. ఏ రికార్డు అయినా మెగాస్టార్‌కు దాసోహం అనాల్సిందేనని కామెంట్లు చేస్తున్నారు.



## షేన్ వార్న్ రికార్డును సమం చేసిన అశ్విన్



**హైదరాబాద్ -సూర్య వాస్తవం:** చెన్నై వేదికగా భారత్ – బంగ్లాదేశ్ జట్ల మధ్య జరిగిన తొలి టెస్ట్ మ్యాచ్‌లో స్పిన్ దిగ్గజం రవిచంద్రన్ అశ్విన్ అదరగొట్టిన విషయం తెలిసిందే. తొలి ఇన్నింగ్స్‌లో సెంచరీతో కదం తొక్కిన అతడు.. రెండో ఇన్నింగ్స్‌లో ఏకంగా 6 వికెట్లతో చెలరేగాడు. ఈ క్రమంలో అశ్విన్ తన కెరీర్‌లో మరో రికార్డ్‌ను సొంతం చేసుకున్నాడు. బంగ్లాపై అద్భుత ప్రదర్శనతో కెరీర్‌లో 37వ సారి 5 వికెట్లు తీసిన ఘనతను అశ్విన్ అందుకున్నాడు. దీంతో ఆస్ట్రేలియా స్పిన్ మాంత్రికుడు, మాజీ దిగ్గజం షేన్ వార్న్ రికార్డును సమం చేశాడు. వార్న్ కూడా తన టెస్ట్ కెరీర్‌లో 37 సార్లు 5 వికెట్లు తీశాడు. అయితే వార్న్ కంటే 81 ఇన్నింగ్స్ ముందుగానే అశ్విన్ ఈ ఘనతను సాధించడం విశేషం.

## దులీప్ ట్రోఫీ విజేత ఇండియా-ఎ

**- రన్నర్స్‌గా ఇండియా- సి - ముగిసిన దులీఫ్ ట్రోఫీ**

**అనంతపురం :** దులీఫ్ ట్రోఫీని ఇండియా– ఎ జట్టు కైవసం చేసుకుంది. టోర్నీలో 12 పాయింట్లతో ఇండియా– ఎ జట్టు అగ్రస్థానంలో ఉండి టోర్నీ విజేతగా నిలిచింది. 9 పాయింట్లతో ఇండియా– సి జట్టు రన్నర్స్‌గా ఉంది. అనంతపురం ఆర్‌డిటి స్పోర్ట్స్ విలేజ్‌లో చివరి రౌండ్ పోటీలు ఆదివారం ముగిశాయి. ఇండియా ఎ జట్టు 132 పరుగులతో ఇండియా సి జట్టుపై, ఇండియా డి జట్టు 257 పరుగుల భారీ తేడాతో ఇండియా– బి జట్టుపై విజయం సాధించాయి. ఇండియా బితో జరిగిన మ్యాచ్‌లో ఇండియా –డి బ్యాట్స్‌మెన్ రిక్కీభురు (56, 119) ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా నిలిచాడు. ఇండియా ఎతో జరిగిన మ్యాచ్‌లో సి జట్టు క్రీడాకారుడు సాయిసుదర్శన్ సెంచరీ సాధించాడు. ఇండియా – సితో జరిగిన మ్యాచ్‌లో ఎ జట్టు క్రీడాకారుడు శాశ్వత్ రావత్ (124, 53) ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా నిలిచాడు. ఇండియా సి జట్టు క్రీడాకారులు అన్షుల్ కాంబోజ్ ప్లేయర్ ఆఫ్ ద సిసిఎస్‌గా (16 వికెట్లు, 41 పరుగులు) నిలిచాడు. టోర్నీ విజేత ఇండియా–ఎ జట్టుకు ఎసిఎ కార్యదర్శి సానా సతీష్ బాబు విన్నర్స్ కప్‌ను అందజేశారు.

## పంత్, గిల్ శతక మోత

**- సెంచరీలతో కదం తొక్కిన యువ బ్యాటర్లు**
**- భారత్ రెండో ఇన్నింగ్స్ 287/4 డిక్లేర్డ్**
**- బంగ్లాదేశ్ లక్ష్యం 515, ప్రస్తుతం 158/4**

యువ బ్యాటర్లు రిషబ్ పంత్ (109), శుభ్‌మన్ గిల్ (119) చెపాక్‌లో సెంచరీ మోత మోగించారు. పంత్, గిల్ శతకాలతో చెలరేగటంతో తొలి టెస్టులో టీమ్ ఇండియా పట్టు బిగించింది. రెండో ఇన్నింగ్స్‌లో వేగంగా పరుగులు పిండుకున్న రోహిత్‌సేన.. బంగ్లాదేశ్‌కు 515 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది. టెస్టులో పునరాగమనాన్ని రిషబ్ పంత్ ఘనంగా చాటాడు. 634 రోజుల తర్వాత టెస్టు క్రికెట్ ఆడుతున్న రిషబ్ పంత్.. రీ ఎంట్రీలోనే సెంచరీతో చెలరేగాడు. తనదైన ట్రేడ్‌మార్క్ షాట్లతో విజృంభించిన పంత్.. విలక్షణ షాట్లతో బంగ్లాదేశ్ బౌలర్లపై శివతాండవం చేశాడు. తొలి ఇన్నింగ్స్‌లో డకౌట్‌గా నిష్క్రమించిన గిల్ ఈసారి మూడంకెల స్కోరు అందుకున్నాడు.

515 పరుగుల భారీ ఛేదనలో బంగ్లాదేశ్ ఎదురీదుతోంది. మూడో రోజు ఆట ముగిసే సమయానికి టాప్ ఆర్డర్‌లో నాలుగు వికెట్లు కోల్పోయిన బంగ్లాదేశ్ 158 పరుగులు చేసింది. బంగ్లాదేశ్ విజయానికి మరో 357 పరుగులు అవసరం కాగా.. భారత్ విక్టరీకి మరో ఆరు వికెట్ల దూరంలో నిలిచింది. భారత్, బంగ్లాదేశ్ తొలి టెస్టులో నేడు నాల్గో రోజు ఆట.

**చెన్నై-సూర్య వాస్తవం:** చెపాక్ టెస్టులో టీమ్ ఇండియా విజయానికి చేరువైంది!. బ్యాట్‌తో, బంతితో తిరుగులేని ప్రదర్శన కనబరుస్తున్న భారత్ నాల్గో రోజే గెలుపు గీత దాటేందుకు సిద్ధమవుతోంది. యువ బ్యాటర్లు శుభ్‌మన్ గిల్ (119 నాటౌట్, 176 బంతుల్లో 10 ఫోర్లు, 4 సిక్స్‌లు), రిషబ్ పంత్ (109, 128 బంతుల్లో 13 ఫోర్లు, 4 సిక్స్‌లు) శతక మోగించారు. దీంతో బంగ్లాదేశ్ ముంగిట 515 పరుగుల కొండంత లక్ష్యం నిలిచింది. మరో రెండున్నర రోజుల ఆట మిగిలి ఉండగా ఛేదన షురూ చేసిన బంగ్లాదేశ్ అశ్విన్ స్పిన్ మాయకు అప్పుడే నాలుగు వికెట్లు కోల్పోయింది. కెప్టెన్ నజ్ముల్ హెుసేన్ శాంటో (51 నాటౌట్, 60 బంతుల్లో 4 ఫోర్లు 3 సిక్స్‌లు) అజేయ అర్ధ సెంచరీతో బంగ్లాదేశ్ పోరాటాన్ని కొనసాగిస్తున్నాడు. మూడో రోజు ఆట ముగిసే సమయానికి బంగ్లాదేశ్ ఛేదనలో 37.2 ఓవర్లలో 158/4 పరుగులు చేసింది.

**అశ్విన్ మాయ**

515 పరుగుల లక్ష్య ఛేదనలో బంగ్లాదేశ్ దూకుడు చూపించింది. ఓపెనర్లు జాకిర్ హసన్ (33), షాద్‌మ్యాన్ ఇస్లామ్ (35)లు తొలి వికెట్‌కు 62 పరుగులు జోడించారు. పిచ్ నుంచి సహకారం లేకపోయినా పేస్ దళపతి బుమ్రా తొలి బ్రేక్ అందించాడు. జాకిర్ హసన్‌ను సాగనంపి వికెట్ల వేటకు తెరతీశాడు. ఆ తర్వాత ఆఫ్ స్పిన్నర్ అశ్విన్ మాయజాలం చూపించాడు. ఓ ఎండ్‌లో నజ్ముల్ శాంటో (51 నాటౌట్) పేస్, స్పిన్‌ను సమర్థవంతంగా ఎదుర్కొన్నాడు. అజేయ అర్ధ సెంచరీతో కెప్టెన్ ముందుండి నడిపించాడు. కానీ మరో ఎండ్‌లో అశ్విన్ మాయ చేశాడు. ఇస్లామ్, మోమినుల్ హాక్ (13) సహా ముష్ఫికర్ రహీమ్ (13)లను అశ్విన్ అవుట్ చేశాడు. శాంటో, షకిబ్ (5 నాటౌట్)



అజేయంగా క్రీజులో నిలిచారు. భారత్ విజయానికి మరో ఆరు వికెట్ల దూరంలో నిలువగా.. బంగ్లాదేశ్‌కు మరో 357 పరుగులు అవసరం. బ్యాటర్లలో లిటన్ దాస్, మెహిది హసన్ మిరాజ్ బ్యాటింగ్‌కు రావాల్సి ఉంది.

**ఆ ఇద్దరు శతకొట్టారు**

ఓవర్‌నైట్ స్కోరు 81/3తో మూడో రోజు బ్యాటింగ్‌కు వచ్చిన భారత్.. యువ బ్యాటర్లు శుభ్‌మన్ గిల్ (119 నాటౌట్), రిషబ్ పంత్ (109) శతకాలతో వేగంగా పరుగులు పిండుకుంది. ఓ ఎండ్‌లో పంత్ ధనాధన్ దంచికొట్టగా.. మరో ఎండ్‌లో గిల్ సమయోచిత ఇన్నింగ్స్ నమోదు చేశాడు. నాలుగు ఫోర్లు, రెండు సిక్సర్లతో 88 బంతుల్లోనే పంత్ అర్ధ సెంచరీ సాధించాడు. 124 బంతుల్లో సెంచరీ బాదిన పంత్.. రీ ఎంట్రీని ఘనంగా చాటాడు. నాలుగు ఫోర్లు, రెండు సిక్సర్లతో అర్ధ సెంచరీ అందుకున్న గిల్.. 161 బంతుల్లో శతకం సాధించాడు. స్పిన్నర్లు, పేసర్లపై పంత్ విలక్షణ షాట్లతో అలరించగా.. గిల్ ఆఖరు వరకు అజేయంగా నిలిచాడు. కెఎల్ రాహుల్ (22 నాటౌట్) నాలుగు ఫోర్లతో మెరిశాడు. 64 ఓవర్లలో 4 వికెట్లకు 287 పరుగులు చేసిన భారత్.. రెండో ఇన్నింగ్స్‌ను 514 పరుగుల ఆధిక్యంతో డిక్లరేషన్ ప్రకటించింది.

**స్కోరు వివరాలు**

భారత్ తొలి ఇన్నింగ్స్ : 376/10

బంగ్లాదేశ్ తొలి ఇన్నింగ్స్ : 149/10

భారత్ రెండో ఇన్నింగ్స్ : యశస్వి (సి) లిటన్ (బి) రానా 10, రోహిత్ (సి) జాకిర్ (బి) టస్కిన్ 5, గిల్ నాటౌట్ 119, కోహ్లి (ఎల్బీ) మిరాజ్ 17, పంత్ (సి,బి) మిరాజ్ 109, రాహుల్ నాటౌట్ 22, ఎక్స్‌ట్రాలు : 5, మొత్తం : (64 ఓవర్లలో 4 వికెట్లకు) 287 డిక్లేర్డ్.

వికెట్ల పతనం : 1-15, 2-28, 3-67, 4-234.

బౌలింగ్ : టస్కిన్ అహ్మద్ 7-1-22-1, హసన్ మహ్మద్ 11-1-43-0, నహిద్ రానా 6-0-21-1, షకిబ్ 13-0-79-0, మిరాజ్ 25-3-103-2, మోమినుల్ 2-0-15-0.

బంగ్లాదేశ్ రెండో ఇన్నింగ్స్ : జాకిర్ (సి) యశస్వి (బి) బుమ్రా 33, ఇస్లామ్ (సి) గిల్ (బి) అశ్విన్ 35, నజ్ముల్ శాంటో నాటౌట్ 51, మోమినుల్ (సి) రాహుల్ (బి) 13, ముష్ఫికర్ రహీమ్ (సి) రాహుల్ (బి) అశ్విన్ 13, షకిబ్ నాటౌట్ 5, ఎక్స్‌ట్రాలు : 8, మొత్తం : (37.2 ఓవర్లలో 4 వికెట్లకు) 158.

వికెట్ల పతనం : 1-62, 2-86, 3-124, 4-146.

బౌలింగ్ : బుమ్రా 7-2-18-1, సిరాజ్ 3.2-1-20-0, ఆకాశ్ 6-0-20-0, అశ్విన్ 15-0-63-3, జడేజా 6-0-29-0.

# రాయలసీమను రతనాలసీమగా మారుస్తాం

## ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు





**నంద్యాల-సూర్య వాస్తవం ప్రతినిధి:** హంద్రీనీవా ప్రధాన కాలువ నుండి సాగునీటి కాలువల ద్వారా స్థిరీకరించిన ఆయకట్టుకు నీరందించి రాయలసీమను రతనాలసీమగా మారుస్తామని ఇరిగేషన్ శాఖ మంత్రివర్యులు నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. ఆదివారం నందికొట్కూరు మండలంలోని మల్యాల ఎత్తిపోతల పథకాన్ని మంత్రి పరిశీలించి జలహారతి ఇచ్చే కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయసూర్య, పత్తికొండ ఎమ్మెల్యే కె. ఇ. శ్యాంబాబు తదితరులు మంత్రి వెంట పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ శాఖ మంత్రివర్యులు నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ హంద్రీనీవా ప్రధాన కాలువ సామర్థ్యాన్ని పెంచి సాగునీటి కాలువల ద్వారా స్థిరీకరించిన ఆయకట్టుకు నీరందించి రాయలసీమను రతనాల సీమగా మారుస్తామన్నారు.

ఆసియాలోనే పెద్దదైన, పొడవైన హంద్రీనీవా ఎత్తిపోతల పథకాన్ని నిర్మించిన ఘనత గత టిడిపి ప్రభుత్వానిదేనని మంత్రి గుర్తు చేశారు. 3850 క్యూసెక్కుల నీటిని ఎత్తిపోసే మల్యాల ఎత్తిపోతల పథకాన్ని నిర్మించిందన్నారు. గత ప్రభుత్వ పాలనలో హంద్రీనీవా పనులు వెనుకబడి పోయాయని మంత్రి తెలిపారు. ప్రాజెక్టు సామర్థ్యం 40 టీఎంసీలు అయితే కనీసం 20 టీఎంసీల నీటిని కూడా రాయలసీమకు అందించలేని పరిస్థితి నెలకొందన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్ది హంద్రీనీవాను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకొస్తామని మంత్రి తెలిపారు. గత ఐదు సంవత్సరాల్లో ఇరిగేషన్ లో జరిగిన తప్పులను సరిచేస్తున్నట్లు మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం సాగునీటికి బడ్జెట్లో రెండు శాతం నిధులను మాత్రమే కేటాయించారన్నారు. టిడిపి ప్రభుత్వ పాలనలో హంద్రీనీవా ప్రాజెక్టుకు 4 వేల కోట్లకు పైగా ఖర్చుపెట్టి 90 శాతం పనులు పూర్తి చేసిందన్నారు. మిగిలిన 10 శాతం పనులు కూడా గత ప్రభుత్వం చేపట్టలేదన్నారు. నెలలో రెండుసార్లు రాయలసీమలో పర్యటించి సీమ ప్రాజెక్టులు త్వరగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటానని మంత్రి తెలిపారు.

# అభివృద్ధికి బాటలు వేస్తున్నాం

## రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్





**నంద్యాల సూర్య వాస్తవం ప్రతినిధి సెప్టెంబర్ 22:**

రాష్ట్ర ప్రభుత్వం వందరోజుల పాలన దిగ్విజయంగా ముగించుకుని అభివృద్ధికి బాటలు వేస్తుందని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. ఆదివారం నంద్యాల పట్టణంలోని రెండవ వార్డు చింతరగు వద్ద రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ పట్టణాలు, గ్రామీణ వ్యవస్థలు నిర్వీర్యం అవుతున్న పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం వాటిని బలోపేతం చేసి అభివృద్ధికి బాటలు వేస్తోందన్నారు. వందరోజుల పాలన దిగ్విజయంగా ముగించుకుని అభివృద్ధివైపు ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తుందని చెప్పారు. ప్రజలకు ఉపయోగపడే పనులను మాత్రమే ప్రభుత్వం చేపడుతుందని స్పష్టం చేశారు. ప్రజలలోకి వెళ్లి వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారన్నారు. ఈ మేరకు అన్ని పట్టణాలు, గ్రామాలలో ఇది మంచి ప్రభుత్వం - ప్రజావేదిక కార్యక్రమాలు వారం రోజులు పాటు చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. అధికారంలోకి రాగానే పింఛన్ సొమ్ము రూ.మూడు నుంచి రూ.నాలుగు వేలకు పెంచడం, దివ్యాంగులకైతే రెండింతలు చేసి రూ.6,000లు ఇవ్వడం శుభ పరిణామన్నారు. భూములకు భద్రతలేక, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేశామన్నారు. వంద రోజుల్లోనే 16,437 డిఎస్సి పోస్టుల విడుదల చేశామన్నారు. అన్నా క్యాంటీన్లను పునరుద్ధరించి కేవలం ఐదు రూపాయలకే టిఫిను, భోజనం అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. ప్రజా ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకుని, ప్రజలకు ఉపయోగపడే పనులనే ప్రభుత్వం చేపడుతుందని మంత్రి తెలిపారు. పొదుపు సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలను అందిస్తున్నామని చెప్పారు. వరద విపత్తు సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి 10 రోజులు బస్సులోనే ఉండి ప్రజలకు సహాయక చర్యలు అందేలా చూశారన్నారు. విపత్తు ప్రభావాన్ని తగ్గిస్తూ సహాయక చర్యలు అందించడంలో కృతార్థులయ్యారన్నారు. గ్రామాలలో ఉపాధి హామీ పథకం కింద రహదారులు, మురికి కాల్వలు నిర్మిస్తామన్నారు. అభివృద్ధి పనులలో నాణ్యత పాటించాలని, రాజీ పడొద్దని మంత్రి సూచించారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. ప్రభుత్వం ఏర్పాటైన వంద రోజులలో ప్రజలకు సుపరిపాలన అందిస్తుందన్నారు. సంకల్పం, చిత్తశుద్ధితో అతి తక్కువ కాలంలోనే అనేక విజయాలు సాధిస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. భారీ వర్షాలు, గోదావరి, కృష్ణా నది వరదలతో గ్రామాలలో వందల ఇళ్ళు జలదిగ్బంధంలో చిక్కుకుంటే సీఎం పది రోజులు బస్సులోనే ఉండి యంత్రాంగానికి స్ఫూర్తిని చ్చారన్నారు. ప్రకృతి విపత్తు ప్రభావాన్ని తగ్గించి యంత్రాంగం సమర్థంగా పని చేసిందని వివరించారు. ప్రజలకు మేలు చేయడమే లక్ష్యంగా యంత్రాంగం పరిపాలనలో నిమగ్నమయిందని చెప్పారు. ప్రజల సంక్షేమం కొరకు ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందన్నారు. అంతకుముందు మంత్రి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వినతి పత్రాల ద్వారా కొందరు తమ సమస్యలను విన్నవించగా, మరి కొందరు మా ఇబ్బందులను తొలగించాలని అభ్యర్థించడంతో తక్షణమే పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నంద్యాల ఆర్డీఓ మల్లికార్జున రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి, ఒకటో వార్డు కౌన్సిలర్ నాగార్జున , రెండో వార్డు టిడిపి ఇన్చార్జ్ జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా చదరంగం జట్ల ఎంపిక పోటీలు

**నంద్యాల-సూర్య వాస్తవం ప్రతినిధి:** నంద్యాల జిల్లా చెస్ సంఘం ఆధ్వర్యంలో రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో ఓపెన్,15 సంవత్సరాలలోపు బాలికల నంద్యాల జిల్లా చదరంగం జట్ల ఎంపిక పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన బహుమతి ప్రదాన కార్యక్రమంలో నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని ట్రోఫీలు, పతకాలు అందజేశారు . ఈ కార్యక్రమంలో ఆంధ్ర చెస్ సంఘం సంయుక్త కార్యదర్శి ,జిల్లా సంఘం ప్రధాన కార్యదర్శి రామసుబ్బారెడ్డి, ఉపాధ్యక్షులు రాజ చక్రవర్తి, కోశాధికారి శ్రీనిష్, టోర్నమెంట్ ఆర్బిటర్ నిర్వాహకురాలు సుజాత పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ చదరంగం మెదడుకు



పదును పెడుతుందని, ఈ క్రీడ వలన బాలలలో మానసిక వికాసం కలుగుతుందని, ఏకాగ్రత పెరుగుతుందని అన్నారు. చదరంగం క్రీడ విద్యార్థులలో గెలుపు ఓటములను స్వీకరించే మనస్తత్వం, ఓటమి చెందాక తిరిగి గెలవాలనే పట్టుదల పెంచే క్రీడ అన్నారు. నిరంతర సాధన ద్వారా చదరంగంలో మెలకువలను, నైపుణ్యాన్ని పెంచుకోవాలని కోరారు. రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ ఓపెన్ మరియు బాలికల జిల్లా చదరంగం జట్టు ఎంపిక పోటీలలో విజేతలుగా నిలిచిన వారు త్వరలో రాజమండ్రిలో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

**జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు**

బాలుర విభాగం లో ఆళ్లగడ్డ కు చెందిన గడ్డం శెట్టి రోహన్ ప్రథమ స్థానంలో నిలువగా, నంద్యాలకు చెందిన శివ కార్తికేయ,సుమంత్,వెంకట ముకుల్ ఆనంద్ తదుపరి మూడు స్థానాలలో బహుమతులు సాధించారు. బాలికల విభాగంలో నిహారి శ్రీ వైష్ణవి ప్రథమ స్థానం, శాలిని ద్వితీయ స్థానం, హారిక తృతీయ స్థానం, అకల్కా నాలుగవ స్థానంలో నిలిచి బహుమతులు అందుకున్నారు.

# వైఎస్ జగన్‌ను కఠినంగా శిక్షించాలి



**పత్తికొండ-సూర్య వాస్తవం:** తిరుమల వెంకటేశ్వర స్వామి లడ్డూ ప్రసాదాన్ని కల్తీ చేయించిన వైఎస్ జగనను శిక్షించాలని తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సాంబశివరెడ్డి అన్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు సాంబశివరెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వంద రోజుల పాలనలో ఏమి అభివృద్ధి చేసిందని మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అడగడం విడ్డూరంగా ఉందని అన్నారు. వందరోజుల పాలనలో 3000 ఉన్న పెన్షన 4000 చేయలేదా వికలాంగులకు 6000 పెన్షన్ చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని అన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, ఉచిత ఇసుక ప్రవేశపెట్టామన్నారు. శిలాఫలకాలు పగలగొట్టే చరిత్ర మీరు నేర్పినదే కాదా అని ప్రశ్నించారు. జొన్నగిరి చెరువు దగ్గర చంద్రబాబు నాయుడు ఏర్పాటు చేసిన పైలాన్ అక్కడి వైసిపి నాయకులు ధ్వంసం చేయలేదా అని ప్రశ్నించారు. వందరోజుల పరిపాలనలో ప్రజలు ఎంత సంతోషంగా ఉన్నారో ఏ గ్రామానికి వెళ్లిన ప్రజలే నీకు చెప్తారని ఆ గ్రామాలకు వెళ్లి ప్రజలను అడుగు అని మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవికి తెలుపుతున్నామన్నారు. తిరుమల వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదంలో జంతువుల కొవ్వు ఉపయోగించి హిందువుల మనోభావాలు దెబ్బతీసిన జగన్ను జైల్లో పెట్టాలని అన్నారు. ఐదేళ్ల పాలనలో వ్యవస్థలను నిర్వీర్యం చేసిన జగన్ అక్రమాలు చేసి కోట్లాది రూపాయల సొమ్మును దోచుకున్నాడని మండిపడ్డారు. చివరికి వెంకటేశ్వర స్వామి భక్తుల మనోభావాలను దెబ్బ తీశారని, ఇలాంటి వారిని ఉపేక్షించ కూడదన్నారు .ఆలయాల్లో భక్తుల సమస్యలు పట్టించుకోవడం పక్కనపెట్టి సొంత జేబులను నింపుకోవడానికే వైసీపీ నేతలు ఆ పార్టీకి వంతపాడుతున్న అధికారులు ఐదేళ్లు పనిచేశారు. పరమ పవిత్రమైన తిరుమలలో ఇంతటి ఘోర అపచారానికి పాల్పడిన నీచురపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పురుషోత్తం చౌదరి, మనోహర్ చౌదరి, విజయ మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

# గూడూరులో యువకుడి దారుణ హత్య



**కోడుమూరు-సూర్య వాస్తవం:** కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గం గూడూరులో యువకుడు ఆదివారం దారుణహత్యకు గురయ్యాడు. కొంతమంది దుండగులు యువకుడి గొంతు కోసి హతమార్చినట్లు తెలుస్తోంది. గూడూరుకు చెందిన రవి అనే యువకుడిని కత్తులతో దాడి చేసి దుండగులు చంపివేశారు. అక్రమ సంబంధమే ఇందుకు కారణమై ఉండొచ్చని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని క్లూజ్ టీంతో వివరాలు సేకరిస్తున్నారు.

# నేడు ప్రజా విజ్ఞప్తుల స్వీకరణ



**నంద్యాల-సూర్య వాస్తవం:** ఈ నెల 23వ తేదీ సోమవారం నంద్యాల పట్టణం కలెక్టరేట్ లోని సెంటినరీ హాలులో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అర్జీలు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి, ప్రజల నుంచి అర్జీలు స్వీకరించే ప్రక్రియను "పబ్లిక్ గ్రివియన్స్ రెడ్రెస్సల్ సిస్టం (పి జి ఆర్ ఎస్)" ద్వారా చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించే "పబ్లిక్ గ్రివియన్స్ రెడ్రెస్సల్ సిస్టం" కార్యక్రమానికి ఈ నెల 23వ తేదీ ఉదయం 9-30 గంటలకు జిల్లాధికారులందరూ హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు. అలాగే జిల్లా కేంద్రంతో పాటు మండల, నియోజకవర్గ, డివిజన్ స్థాయిలో కూడ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.

# పర్యాటక రంగంపై వక్తృత్వ, క్విజ్ పోటీలు

**నంద్యాల-సూర్య వాస్తవం:** ఈనెల 27వ తేదీ ప్రపంచ పర్యాటక దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని కళాశాల, పాఠశాల విద్యార్థులకు వక్తృత్వ, క్విజ్, డ్రాయింగ్/పెయింటింగ్ విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా పర్యాటక అధికారి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. నంద్యాల టూరిజం డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ పోటీల్లో విద్యార్థులు విరివిగా పాల్గొనాలన్నారు. పర్యాటకం మరియు శాంతి అనే అంశం వక్తృత్వ పోటీ, ప్రముఖ పర్యాటక ప్రదేశాలపై డ్రాయింగ్ పోటీలునిర్వహించబడతాయన్నారు. ప్రపంచ, భారత్, ఆంధ్రప్రదేశ్ టూరిజంలపైన క్విజ్ నిర్వహించడంతోపాటు విద్యార్థులు, యువకులకు ఒక నిమిషం నిడివి గల వీడియో, అలాగే జిల్లాలోని ప్రముఖ పర్యాటక ప్రదేశాలు పర్యాటకులకు తెలియజేస్తూ ఆకట్టుకొనే 15 నుంచి 20 సెకండ్ల నిడివితో గల రీల్స్, వీడియోలు రూపొందించి సమర్పించాల్సి ఉంటుందన్నారు. వీటిలో ఉత్తమంగా ఎంపిక కాబడిన వాటికి 27వ తారీకున ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు . ఈ నెల 26 వ తేదీ నాటికి టూరిజం వీడియో మరియు రీల్స్ సమర్పించవలసి ఉంటుందని జిల్లా పర్యాటక అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. ఇతర వివరాలకు 7995087089 మరియు 8297098022 లను సంప్రదించాల్సిందిగా ఆయన తెలిపారు.

# నటి జత్వానీకి భద్రత కల్పిస్తున్నాం

## విజయవాడ సీపీ

**అమరావతి -సూర్య వాస్తవం :** బాలీవుడ్ నటి కాదంబరీ జత్వానీ కేసులో వైకాపా నేత కుక్కల విద్యాసాగర్‌ను అరెస్టు చేశామని ఎన్టీఆర్ జిల్లా సీపీ రాజశేఖర్‌బాబు తెలిపారు. ఇవాళ అర్ధరాత్రికి విద్యాసాగర్‌ను విజయవాడకు తీసుకొస్తామని, సోమవారం కోర్టులో హాజరుపరుస్తాని చెప్పారు. ముంబయి నటి కేసులో పూర్తిస్థాయిలో దర్యాప్తు జరుగుతోందన్నారు. ఈ వ్యవహారంలో ఇంకా ఎవరెవరు ఉన్నారనేది ఆరా తీస్తున్నామన్నారు. ఈ నేపథ్యంలో జత్వానీకి భద్రత కల్పిస్తున్నామని సీపీ తెలిపారు.



## ఎమ్మెల్యే రఘురామకృష్ణం రాజు తన పదవికి రాజీనామా చేయాలి

**- కడప జిల్లా మాల మహానాడు యూత్ ప్రెసిడెంట్ తిట్ల చిట్టి బాబు**

**మైదుకూరు – సూర్య వాస్తవం:** ఎమ్మెల్యే రఘురామకృష్ణం రాజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాళ్లు మొక్కి క్షమాపణ చెప్పి తన పదవికి రాజీనామా చేయాలని కడప జిల్లా మాల మహానాడు యూత్ ప్రెసిడెంట్ తిట్ల చిట్టి బాబు డిమాండ్ చేశారు. రఘురామకృష్ణం రాజు ఒక ప్రజా ప్రతినిధిగా సమాజంలో ఉండటం ఎంత మాత్రమూ శ్రేయస్కరం కాదన్నారు. ఎందుకంటే ఆయన ప్రజాప్రతినిధి కావడానికి భారత రాజ్యాంగం ద్వారానే అయ్యానన్న విషయాన్ని మర్చి పోయినట్టు ఉన్నారన్నారు భారతదేశానికి ఒక దశ దిశను నిర్ణయించిన దైవం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫ్లెక్సీని అక్కడనుండి తొలగించడం చాలా వంచనకరమని అక్కడ ఏదైనా పొరపాటు జరిగి ఉంటే దానికి ఒక చట్టం ఉంటుందని దాని ప్రకారం తొలగించాలన్నారు. తక్షణమే ఆయన్ను సస్పెండ్ చేసి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసును నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఇందులో బండి పుల్లయ్య, భూమిరెడ్డి, చిన్న మాధవయ్య పాల్గొన్నారు.

## నేడు ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం రద్దు



**కడప బ్యూరో – సూర్య వాస్తవం:** నేడు కడప కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ శివ శంకర్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 100 రోజుల పాలన పూర్తి అయిన సందర్భంగా చేస్తున్న గ్రామ సభలు, ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో అధికారులు నిమగ్నమై ఉండటంతో ఈ సోమవారం కార్యక్రమం రద్దు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు గమనించి కలెక్టర్ కార్యాలయంకు ఎవరూ రావద్దని సూచించారు.

## పరిటాల శ్రీరామ్ పుట్టినరోజు వేడుకలు



**పులివెందుల – సూర్య వాస్తవం:** పులివెందుల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ యువ నాయకులు పరిటాల శ్రీరామ్ పుట్టినరోజు సందర్భంగా (తొండూరు వేణు) ఆధ్వర్యంలో పులివెందుల అంకాలమ్మ గుడి దేవస్థానంలో ఆదివారం ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం శ్రీ వీరనారాయణ స్వామి అందులో ఆశ్రమంలో కేకులు కట్ చేసి అందులోకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా తొండూరు వేణు మాట్లాడుతూ పరిటాల శ్రీరామ్ జన్మదిన వేడుకలు పులివెందులలో తమ ఆధ్వర్యంలో జరగడం ఆనందంగా ఉందని పులివెందుల పట్టణంలోని అందులో ఆధ్వర్యంలో జరుపుకోవడం ఎంతో ఆనందదాయకమన్నారు. పరిటాల శ్రీరామ్ నిండు నురెళ్ళు ఆరోగ్యరాలతో ఉండాలని మంచి ఉన్నత మైన పదవులు పొందాలి పేర్కొన్నారు. అనంతరం అందులో ఆశ్రమంలో అందులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శరత్, రవి, మల్లేష్, మాబాషా, ఇమ్రాన్, శుభహన్, మొదలగు అభిమానులు ఆశ్రయం నిర్వాహకులు అనిమెల రామ మోహన్ పాల్గొన్నారు.

## నేత్రాలు, దంతాల సంరక్షణపై దృష్టి సారించాలి



**ప్రొద్దుటూరు – సూర్య వాస్తవం :** నేత్రాలు, దంతాల సంరక్షణ పై దృష్టి సారించాలని ప్రముఖ వైద్యులు అభిలాష్ నేత్ర వైద్యశాల డాక్టర్ యస్.గురుమూర్తి, డాక్టర్ యస్.గురు అభిలాష్, శ్రీనిధి దంత వైద్యశాల డాక్టర్ యస్.హనుమంత్ నాయక్ తెలిపారు. ఆదివారం మండలంలోని గోపవరం పంచాయతీ ఆచారి కాలనీ లోని వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయం ఆవరణలో వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి మరియు దంత వైద్య శిభిరం నిర్వహించారు. ప్రజలు పాల్గొని దంత, నేత్ర సమస్యలకు చికిత్స పొందారు. ఈ సందర్భంగా వైద్యులు ప్రతి ఒక్కరూ నేత్రాలను, దంతాలను కాపాడుకోవాలని, నేత్ర సంబంధిత సమస్యలు వుంటే వైద్యుని సంప్రదించాలని, ప్రతి రోజు రెండు సార్లు బ్రష్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ బచ్చల పుల్లయ్య, టీడీపి నాయకులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున వైద్య శిభిరంలో పాల్గొన్నారు.

## కూటమి ప్రజా ప్రభుత్వం



**ప్రొద్దుటూరు–సూర్య వాస్తవం :** కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని టిడిపి నాయకులు అన్నారు. ఆదివారం తెలుగుదేశం కూటమి ప్రభుత్వం వందరోజుల పరిపాలన గురించి ఇది మంచి ప్రభుత్వం, మనందరి ప్రభుత్వం అంటూ స్థానిక శ్రీనివాసనగర్ వీధిలోని ప్రజలకు వివరిస్తూ తెలుగుదేశం కూటమి ప్రభుత్వం సాధించిన విజయాల కరపత్రాల్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కడప పార్లమెంటరీ మైనారిటీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి టప్పా మహబూబ్ బాష, నందమూరి యువసేవాసమితి ఉపాధ్యక్షుడు సిజె. వెంకట సుబ్బయ్య, తెలుగుదేశం నాయకులు రహంతుల్లా, షేక్షావలి తదితరులు పాల్గొన్నారు.

# నిద్రమత్తులో పులివెందుల విద్యాశాఖ అధికారులు

**- ప్రైవేటు పాఠశాలలో ఏం జరుగుతున్న పట్టించుకోని వైనం**

**- అధికారుల అనుమతులతో మాకేంటి పని అంటున్న ప్రైవేట్ విద్యా సంస్థలు**



**పులివెందుల – సూర్య వాస్తవం:** గాఢ నిద్రలో పులివెందుల విద్యాశాఖ అధికారులు ఉన్నారని చెప్పుకోవచ్చు అంతేకాకుండా ప్రైవేటు పాఠశాలలో ఏం జరుగుతున్న పట్టించుకోని అధికారి కరువయ్యాడని చెప్పుకోవచ్చు. ఇదే అదునుగా భావించిన ప్రైవేటు విద్యాసంస్థలు అధికారుల అనుమతులతో మాకేంటి పని అన్నట్లుగా వ్యవహరిస్తున్న ప్రైవేట్ విద్యా సంస్థలు ప్రభుత్వ నిబంధన ప్రకారం ప్రైవేట్ స్కూల్లో విద్యార్థులకు కావాల్సిన వసతులు మరియు క్రీడా స్థలంతో పాటు ఏదైనా అగ్ని ప్రమాదం వాటిలితే వాటి నుంచి తప్పించుకునేందుకు ఉండవలసిన వసతులు కానీ, ఏదైనా ఇబ్బంది జరిగితే డైరెక్ట్ గా అంబులెన్స్ వచ్చే విధంగా కూడా దారులు లేని పాఠశాలలు ఎన్నో ఉన్నాయని చెప్పుకోవచ్చు వివరాలు లేకుంటే పులివెందులలోని మండల విద్యా శాఖ అధికారులు ఉన్నారా లేరా అన్న ప్రశ్న ప్రతి ఒక్కరిలో ఉన్నది సంబంధ అధికారులు ఉంటే ప్రైవేట్ పాఠశాల వారు ఇష్టాల రాజ్యంగా సెలవు దినాలలో విద్యార్థులకు క్లాస్ నిర్వహించుకోవడం, కనీసం క్రీడా వసతులు లేని పాఠశాలకు అనుమతులు ఇవ్వడం మరికొన్ని పాఠశాలలైతే అగ్నిమాపరి సిబ్బంది నుంచి పాత అనుమతి పత్రాలతోని పబ్బం గడుపుతూ కొత్త వాటిని రెన్యువల్ చేయించకుండా నడుచుకోవడం జరుగుతుంది.

అంతేకాకుండా ప్రతి ఒక్క స్కూలుకు బస్సులు ఆటోలు ఏర్పాటు చేసుకొని ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం వ్యవహరిస్తుంటే ఆ బస్సులకు ఆటోలకు ఫిట్నెస్ ఉందా లేదా అన్న విషయాలను కూడా సంబంధిత అధికారులు పట్టించుకోలేదని పట్టణం కూడా వస్తుంది అంతే కాకుండా బస్సులో వెళ్లేటప్పుడు సీటింగ్ ప్రకారం పిల్లలను కాకుండా అత్యధిక సంఖ్యలో పిల్లలను బస్సులో కూర్చోబెట్టి ప్రధాన కొనసాగిస్తున్నట్లు కూడా స్పష్టంగా అర్థం అవుతుంది బస్సులకు ఫిట్నెస్ మరియు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రైవేటు యాజమాన్యాలు పట్టించుకోకుండా వారికిష్టారాజ్యంగా నడుచుకోవడం పిల్లలు ఉన్న సంఖ్య కంటే ఎక్కువగా బస్సులో ఎక్కించడం రవాణా చేయడం జరుగుతుంది ఏదైనా ప్రమాదం జరిగితే ఆ ప్రమాదానికి బాధితులు ఈ సంబంధిత అధికారులు ఉంటారా లేక విద్యాసంస్థల ఉంటారా అనే ప్రశ్న కూడా అనేకమందిలో ఉంది ప్రమాదం జరిగి ఎలాంటి ప్రమాణస్టం జరగకపోతే ఎవరికి ఇబ్బందులు ఉండవు కానీ ప్రాణమిస్తాం జరిగితే దానికి బాధ్యతలను మిత్రమా అధికారులను చేయాలా అనే ప్రశ్నలు కూడా చాలా కలుస్తుంది ప్రైవేట్ విద్యాసంస్థలు నడవాలంటే సంబంధిత జిల్లా మండల విద్యాశాఖ అధికారుల నిబంధనల ప్రకారం నేర్చుకోవడం తప్పు వారి ఆదేశాల తప్పక ఉండాలి కానీ అనేక ప్రైవేట్ పాఠశాలలో నిబంధన విరుద్ధంగా ఆ పాఠశాలలో హాస్టల్స్ ఏర్పాటుచేసి విద్యార్థులు తల్లిదండ్రులకు నుంచి డబ్బులు తీసుకుని ఆ విద్యార్థులకు మంచి సౌకర్యాలు కల్పించకుండా, నాణ్యతమైన ఆహారాన్ని అందించకుండా విద్యార్థులను ఇబ్బందులు గురిచేస్తున్నారు.

కొన్ని పాఠశాలలైతే విద్యార్థులకు హాస్టల్ గా ఏర్పాటు చేసిన రూములలో కనీసం దోమల నివారణ , వెంటిలేషన్ రూములో గాలి కానీ వెళ్ళలేని పరిస్థితి ఉన్నది అదే విధంగా విద్యార్థులు ఉండే ఆహారంలో కూడా అక్రమ నిలవరించిన స్టోర్ బియ్యం బియ్యంతోనే పిల్లలకు భోజనాలు పెడుతున్నట్టు కూడా సమాచారం ఇదేమిటని ప్రశ్నిస్తే మాకు ఆ నాయకుడు మిత్రుడు ఫలానా నాయకుడు మా బాలయ్య స్నేహితుడు అంటూ లేనిపోని పొంతనలేని మాటలు చెబుతూ ప్రశ్నించిన వారిపై ఎదురు దాడి తిరిగే పరిస్థితి ఏర్పడింది ఇవన్నీ తెలిసిన సంబంధిత అధికారులు ఎందుకు చర్యలు చేపట్టలేదు అని మరికొందరు ప్రశ్న ఉంది అధికారులు ఈ ప్రైవేట్ స్కూలు యాజమాన్యం నుంచి నెల మాములు ఏమైనా వసూలు చేస్తున్నారా చేయకపోతే ఎందుకు చర్యలు చేపట్టలేదని మరికొందరు సూటిగా ప్రశ్నిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ మాత్రం ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి వైపున నడిపించేందుకు అన్ని రకాల కృషి చేయడంతో పాటు ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యతమైన విద్య సౌకర్యాలను కల్పించడం జరుగుతుంది రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ఆదర్శంగా తీసుకుని విద్యార్థులను భవిష్యత్తులో మంచి విద్యావస్థలుగా చేయాలని సంకల్పంతో విద్యాసంస్థలు కావలసిన అన్ని వసతులు, మంచి ఆహారం అందించడంతోపాటు విద్యార్థులకు పుస్తకాలు దుస్తులు అన్ని ఉచితంగా ఇస్తూ ప్రభుత్వ పాఠశాల కొనసాగించడం జరుగుతుంది కానీ ఇలా కిందిస్థాయి అధికారులు పై నిబంధనలను పాటించకుండా మా పిల్లలు చదవలేదు కదా అనే దూరంలో వ్యవహ రించడం చాలా హీనమైన చర్యగా చెప్పుకోవచ్చని చర్చించుకుంటున్నారు.

ఇలాంటి నిద్ర మొత్తంలో ఉన్న అధికారులపై ప్రభుత్వం చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటే తప్ప మరొక అధికారికి భయం ఉండదని మరికొందరు చెప్పుకుంటున్నారు. ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులు ఉన్నప్పటికీ కొంతమంది తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాల వైపు దృష్టిమల్లడంతో ఇది అతనిగా భావించిన ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం కూడా వచ్చిన వారి నుంచి అధిక వసూలు చేయడంతో పాటు అదే పాఠశాలలో పుస్తకాలు మరియు దుస్తులు అన్ని వారే విక్రయించి అధిక వసూలు చేయడంతో పాటు ఫీజులు కూడా అధికంగా వసూలు చేస్తున్నారు ఇవన్నీ తెలిసిన అధికారులు ఎందుకు చర్యలు చేపట్టలేదని మరికొందరు చర్చించుకుంటున్నారు. ప్రైవేటు పాఠశాలలో పైన తెలిపిన విధంగా వసతులు లేవని మరియు హాస్టల్ ఏర్పాటు చేశారని సంబంధిత అధికారులకు తెలియజేసినప్పటికీ కూడా వారు ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఉండడం చూస్తుంటే వీరికి మామూలైన అందాలి లేక సంబంధిత ఉన్నతాధికారుల భయం కూడా లేకున్నట్లు చెప్పుకోవచ్చు ఏదైనాప్పటికీ ఇలాంటి అధికారులపై కఠించాలని తీసుకోవాల్సిన పరిస్థితి ఎంతైనా ఉందని చర్చించుకుంటున్నారు.

# మహిళల భద్రతకు, భవిష్యత్తుకు పాలకులదే బాధ్యత

**- ఎల్ఐసి బలోపేతం దిశగా పనిచేద్దాం**

**- శ్రామిక మహిళా నూతన కన్వీనర్‌గా వసుప్రద**

**- కడప ఎల్ఐసి శ్రామిక మహిళ సదస్సులో యూనియన్ జోనల్ ఉపాధ్యక్షులు ఎం. కామేశ్వరి**



**కడప సిటీ – సూర్య వాస్తవం :** మహిళల సమస్యలపైపాలకులు, పార్టీలు రాజకీయాలకు తీతంగా స్పందించాలని ఎల్ఐసి కడప డివిజన్ శ్రామిక మహిళా సదస్సులో యూనియన్ జోనల్ ఉపాధ్యక్షురాలు ఎం.కామేశ్వరి అన్నారు. కోల్కతా జూనియర్ డాక్టర్ హత్యాచారమైనా, మహిళా ప్రాతినిధ్య బిల్లు ఐనా, శ్రామిక మహిళల సమస్యల పట్ల అయినా ఆ రకమైన సమన్వయ దృష్టి, ఐక్య కార్యాచరణ లేకపోవడం వల్లనే ప్రపంచంలో మన మహిళల పరిస్థితి అంతర్జాతీయ ర్యాంకుల్లో వెనుకబడి ఉండడానికి కారణమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఎల్ఐసి పరిరక్షణ, సేవల విషయంలో మహిళల భాగస్వామ్యం ప్రశంసనీయమని, సిబ్బంది సమస్యల పరిష్కారంలో యాజమాన్యపు సానుకూల ధోరణి కూడా ఇందుకు కారణమని అన్నారు. బీమా రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఎల్ఐసిని, తమ యూనియన్ ను బలోపేతం చేసుకునే దిశగా తమ కార్యచరణ భవిష్యత్తులో ఉంటుందని అన్నారు. పాలసీదారులకు మేలు చేసేలా లైఫ్, హెల్త్ బీమా పాలసీల ప్రీమియంపై విధించిన జీఎస్టీ ని పూర్తిగా తొలగిస్తూ నవంబర్ లో జరిగే జీఎస్టీ కౌన్సిల్ సమావేశం నిర్ణయించాలని డిమాండ్ చేశారు. యుద్ధాలను నిరసిస్తూ, ఎల్ఐసి లో రిక్రూట్మెంట్ కోరుతూ, సమాజంలో మహిళల భద్రతపై ప్రభుత్వాలు బాధ్యతగా స్పందించాలని కోరుతూ సదస్సు తీర్మాణాలు చేసింది.సదస్సులో పర్సనల్ మేనేజర్ సత్య శ్రీనివాస్, ఐద్వా కన్వీనర్ సుబ్బమ్మ, అంగన్వాడి లక్ష్మీదేవి, జెవివి అరుణ, సైకాలజిస్ట్ సునీత, యూనియన్ జోనల్ నేతలు తిరుపతయ్య, శ్రీనివాసన్, డివిజన్ నేతలు అవధానం శ్రీనివాస్, రఘునాథ రెడ్డి మాట్లాడారు. సదస్సుకు కో కన్వీనర్ వసుప్రద అధ్యక్షత వహించగా, కన్వీనర్ అమీనా పర్వీన్ ప్రవేశపెట్టిన కార్యవర్గ నివేదికను ఆమోదించారు, నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.



**కడప డివిజన్ శ్రామిక మహిళ నూతన కార్యవర్గం**

కన్వీనర్ : వసుప్రద (పి అండ్ జిఎస్), కో కన్వీనర్లు : శ్రీవాణి (కడప), పద్మజాలత (కడప), శ్రీకృష్ణ (కడప), హరిప్రియ (నంద్యాల), లత (ఆదోని), శివనందిని (గుంతకల్), లక్ష్మీదేవి (ధర్మవరం)

## బీజేపీలో చేరి దేశ నాయకులుగా ఎదగండి



**ప్రొద్దుటూరు – సూర్య వాస్తవం :** బీజేపీలో చేరి దేశ నాయకులుగా ఎదగాలని 13వ వార్డు ఇంచార్జ్ నరేష్ కుమార్ యాదవ్ తెలిపారు. ఆదివారం స్థానిక 13వ వార్డు మన్నాజీరావ్ వీధి, శంకర్రావు వీధి, శ్రీరాములుపేట ప్రాంతాల్లో బిజేపి సభ్యత్వ నమోదు కార్యక్రమం ఆయన ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు స్వచ్ఛందంగా సభ్యత్వ నమోదు చేసుకున్నారు.

సభ్యత్వ నమోదు కార్యక్రమంలో నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి కోనేటి ప్రదీప్ రెడ్డి, రాష్ట్ర కోశాధికారి సివి జయలక్ష్మి, పట్టణ అధ్యక్షుడు వంకదార నరేంద్ర రావు, మహిళా అధ్యక్షురాలు కుమారి, జిల్లా ఉపాధ్యక్షులు భూమిరెడ్డి భాస్కర్ రెడ్డి, గురు ప్రసాద్, సీనియర్ నాయకులు రవి, రాగాల రమణయ్య, చలపతిరావు, పరమేశ్వరరావు,, సుధాకర్ రావు, శ్రీ శ్రీ, అసెంబ్లీ కో కన్వీనర్ గౌరీ, గంగాధర్ రెడ్డి, సుబ్రహ్మణ్యం యాదవ్, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

### - ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి

**పులివెందుల – సూర్య వాస్తవం:** ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని శాసనమండలి సభ్యుడు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం పెద్ద రంగాపురం గ్రామంలో జరిగిన అంకాలమ్మ జాతర కార్యక్రమానికి హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం టిడిపి నాయకులు ఇచ్చిన ఇందులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు గ్రామ ప్రజలు గ్రామ సమస్యల గురించి ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలన్న ఉద్దేశంతోనే కూటమి ప్రభుత్వం వందరోజుల మంచి పాలన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని దీని ద్వారా అధికారులు, ప్రజాప్రతినిధులు గ్రామాలకు వచ్చి సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తారన్నారు.

## హిందూ మనోభావాలను దెబ్బతీసిన వైఎస్ జగన్

### - బిజెపి జిల్లా అధ్యక్షుడు వందల శశిభూషణ్ రెడ్డి



**పులివెందుల– సూర్య వాస్తవం:**
మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో చేసిన తప్పిదానవల్ల తిరుపతి లడ్డులో కల్తీతో హిందువుల మనోభావాలను ఎంతగానో దెబ్బతీసిందని వైయస్సార్ కడప జిల్లా బిజెపి అధ్యక్షులు వంగల శశిభూషణ్ రెడ్డి పేర్కొన్నారు. పులివెందుల పట్టణంలో ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వంగల శశిభూషణ్ రెడ్డి మాట్లాడుతూ తిరుపతి వెంకన్న స్వామికి భారత దేశంలోనే కాక ప్రపంచవ్యాప్తంగా భక్తులు ఉన్నారని అలాంటి అతిపెద్ద క్షేత్రమైన తిరుపతిలో స్వామివారి నైవేద్యమైన లడ్డు కల్తీ కావటం చాలా దారుణమైన విషయం అన్నారు. వేల కోట్ల కాదు లక్షల కోట్ల రూపాయలు తిరుపతి దేవస్థానం ఆస్తులని అలాంటి ఆస్తులు కలిగిన దేవస్థానంలోనే అధికారులు గత ప్రభుత్వ పెద్దలు కక్కుర్తి పడి డబ్బుల కోసం భక్తుల మనోభావాలను దెబ్బతీయడమే కాకుండా దేవుని కి అపచారం చేశారని ఆయన పేర్కొన్నారు. గతంలో జగన్ ప్రభుత్వంలోని పెద్దలు తిరుపతి దేవస్థానం అధికారులు మానవత్వం మరచి భగవంతునితో వ్యాపారం చేశారన్నారు.

## గంగమ్మ తల్లికి ఘనంగా బోనాలు



**లక్కిరెడ్డిపల్లె – సూర్య వాస్తవం:** మండలంలోని అనంతపురం గ్రామంలో వెలసిన గంగమ్మ తల్లికి ఆదివారం బోనాలు ఘనంగా నిర్వహించారు. అనంతపురం,చౌటపల్లి కొత్తపల్లి,హరిజనవాడ, గుడ్లవారిపల్లి గ్రామ ప్రజలు ఆదివారం అమ్మవారికి అత్యంత వైభవంగా బోనాలు నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేక అలంకారం నిర్వహించి ఘనంగా పూజలు నిర్వహించారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి మారుతి ప్రసాద్ చైర్మన్ మురికినాటి రెడ్డయ్యలు భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు. అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి బోనాలు సమర్పించారు.

## వానొచ్చే.. నీరు నిలిచే



**ప్రొద్దుటూరు– సూర్య వాస్తవం:** ప్రొద్దుటూరు పేరు వినగానే వ్యాపారానికి ప్రసిద్ధి... కానీ వర్షం వస్తే రోడ్లపై నిలిచే వర్షపు నీటికి కూడా ప్రసిద్ధే అని ప్రొద్దుటూరు ప్రజలు చెబుతున్నారు. దీనిలో వాస్తవం లేకపోలేదు. ఈ క్రమంలో ఆదివారం మధ్యాహ్నం 4 గంటల నుంచి 5 గంటల వరకు ఒక మోస్తరు వర్షం కురిసింది. ఈ తరుణంలో ప్రొద్దుటూరు పట్టణంలోని గాంధీ రోడ్డు, హెూమస్పేట, శ్రీరాములపేట, తదితర ప్రాంతాల్లో రోడ్లపై వర్షపు నీరు నిలిచింది. దీంతో ప్రజలు, వాహనదారులు ఒకింత ఇబ్బందులకు గురయ్యారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్లపై వర్షపు నీరు నిలువకుండ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# నిరాశ్రయులకు అన్నదానం

**మైదుకూరు – సూర్య వాస్తవం:**
మైదుకూరులోని బండివారిపల్లెకు చెందిన గంగారపు జయరాముడు సావిత్రి దంపతుల కుమారుడు కోడలు గంగారపు చంద్రమోహన్, భావన దంపతుల సహకారంతో నిరాశ్రయులకు అన్నదానం చేపట్టారు. శ్రీ వెంకటేశ్వర చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఏపీ శివ, జాయిన్ భూమిరెడ్డి రవి కళ్యాణ్ కు పేదలకు సహాయం చేయాలని తెలపగా సిపిఐ కాలనీ లో ఉన్నటువంటి నిరాశ్రయులకు రోడ్ల మీద ఉండే నిరాశ్రయులకు నంద్యాల రోడ్‌లో గుడిసెలో ఉన్నటువంటి నిరాశ్రయులకు ఆహార పదార్థాలు పంపిణీ చేయడం జరిగింది. వారికి సేవ చేయడం ఎంతో ఆనందదాయకమని ఇటువంటి సేవా కార్యక్రమానికి సహకరిస్తున్న వారి కుటుంబానికి శ్రీ వెంకటేశ్వర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపడం జరిగింది.శ్రీ వెంకటేశ్వర చారిటబుల్ ట్రస్ట్ మైదుకూరు లో అనేక కార్యక్రమాల ద్వారా సమాజసేవలో భాగంగా ముందు వెళ్తుందని ఎక్కడైనా ఆహారం మిగిలి ఉన్న సమాచారం తెలియజేస్తే రోడ్ల పైన ఉన్న నిరాశ్రయులకు మరియు అనాథ ఆశ్రమాలకు వారి కుటుంబం పేరుతో వారికి పంపిణీ చేయడం జరుగుతుందని జీవకోటి ఆకలితో అలమటిస్తుందని వీలైనంతవరకు సహాయం చేయడంలో ముందడుగు వేయాలని అలాగే వేస్ట్ పండ్లు కూరగాయలు దాన ఉన్న సమాచారం అందిస్తే మూగజీవాలకు ఆహారం తీర్చే వాళ్ళం అవుతామని సమాచారం అందివ్వడానికి 7702936047, 7901060708 ఈ నెంబర్లకు వివరాలు అందించగలరని శ్రీ వెంకటేశ్వర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తెలియజేశారు.





# పులివెందులలో భారీగా చోరీ

### - 1/3 కేజీ బంగారు, 21/2 కిలో వెండి, లక్ష నగదు అపహరణ

**పులివెందుల– సూర్య వాస్తవం:** పులివెందుల కడప రోడ్‌లో ఉన్న విజయ హోమ్స్ లో హరిప్రియ గ్యాస్ ఏజెన్సీ యజమాని హరి నివాసంలో ఆదివారం చోరీ జరిగింది. వివరాల మేరకు శనివారం వ్యక్తిగత కారణాలతో హరి తన కుటుంబ సభ్యులతో కలిసి బెంగళూరుకు వెళ్లారు. కాపు కాసిన దొంగలు శనివారం అర్ధరాత్రి తాళాలు పగలగొట్టి ఇంట్లో ఉన్న బంగారు, వెండి, నగదును దోచుకు వెళ్లారు . ఆదివారం ఉదయం చుట్టుపక్కల వారు తలుపులు పగలగొట్టి ఉండడంతో వెంటనే యజమానైనా హరికి ఫోన్ చేశారు. ఆయన తన బంధువులను అక్కడికి పంపించారు. ఇప్పటికే ఇంట్లో ఉన్న వస్తువులు చల్లా చదరుగా పడి ఉండడంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. జీవన్ రంగనాథ్ బాబు సిబ్బందితో అక్కడికి చేరుకొని సంఘటన స్థలాన్ని



పరిశీలించారు. యజమాని హరితో చరవాణి మాట్లాడుతూ ఇంటిలో ఏమేం వస్తువులు ఉన్నాయో అడిగి తెలుసు కున్నారు. వారు చెప్పిన వివరాల మేరకు 750 గ్రాముల బంగారు 2.50 కేజీ వెండి లక్ష రూపాయలు నగదు దుండగులు తీసుకుపోయినట్టు పోలీసులు గుర్తించారు. క్లూస్ టీం, డాగ్ స్క్వార్డును రంగంలోకి దించారు.

**సంఘటనా స్థలాన్ని పరిశీలించిన డిఎస్పి**

పులివెందుల లో ఆదివారం విజయ హెూమ్స్ లో హరిప్రియ గ్యాస్ ఏజెన్సీ హరి నివాసంలో దొంగతనం జరగడంతో ఈ విషయం తెలుసుకున్న డీఎస్పీ హరి నివాసాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొంగతనాలను అరికట్టేందుకు ప్రత్యేక దృష్టి పెట్టామని, నైట్ బీట్లను కూడా పెంచామని, దొంగతనాలను పూర్తిస్థాయిలో అరికట్టేందుకు అన్ని చర్యలు చేపట్టామని, ఈరోజు జరిగిన సంఘటన సంబంధించి నిందితులను త్వరలోనే పట్టుకుంటామని అన్నారు.





## మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తా

**లక్కిరెడ్డిపల్లె – సూర్య వాస్తవం :** లక్కిరెడ్డిపల్లె మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి చూపిస్తానని రాష్ట్ర రవాణా, యువజన,క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.ఆదివారం బి. ఎర్రగుడి పంచాయతీలోని బిఏ నాగిరెడ్డిపల్లి గ్రామాలలో సుడిగాలి పర్యటన చేసి ప్రజల సమస్యలపై ఆరాదీశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్కిరెడ్డిపల్లె మండలానికి ప్రత్యేక నిధులు కేటాయించి మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తా మన్నారు. పాలెం గొల్లపల్లి బి.ఎర్రగుడి, చెంచర్లపల్లి గ్రామాలకు రోడ్లు ఏర్పాటు చేస్తామని, త్రాగునీరు సమస్య తలెత్తకుండా అన్ని చర్యలు చేపడతామన్నారు.ప్రజలు సమస్యలు తమ దృష్టికి తేవాలని ఆయన అన్నారు. ఈ ఏడాది మండలంలో కరువు నెలకొన్నదని కరువుపై ప్రత్యేక చర్యలు చేపట్టి రైతులకు న్యాయం చేస్తామన్నారు. అనంతరం వెంకటరమణ కుమారుడి వివాహ వేడుకల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ మాజీ చైర్మన్ ఎర్రగుడి చంద్రశేఖర్ రెడ్డి,మండల యువ నాయకుడు మాజీ ఎంపీటీసీ యనమల మదనమోహన్, షేక్ ఆరిఫ్, వెంకటరమణ, జెకె రెడ్డి, దళిత వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షుడిగా ఏవీ రమణ ఎన్నిక

### - జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన కడప రిటైర్డ్ ఇంజనీర్ కొవ్వూరు మస్తాన్ రావు






**మైదుకూరు – సూర్య వాస్తవం:** మైదుకూరులో జరిగిన కడప జిల్లా రైతు సేవా సమితి తొలి నిర్మాణ మహాసభకు హాజరైన రాయలసీమ రైతు నాయకులు బొజ్జ దశరథ రామ్ రెడ్డి, కడప బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బొగ్గుల గుర్రప్ప నాయుడు, ఆర్టిపిపి కార్మిక నేత వి సుబ్బిరెడ్డి, తదితరులతో రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షుడు ఏవి.రమణ, కే రామ్మోహన్, రాజా, చోక్కం సంజీవ రాయుడు, అన్నవరం వెంకటేశ్వర్లు, మాబు షరీఫ్ రామాంజనేయరెడ్డి, కోటయ్య గారి మురళి హాజరయ్యారు. ఈ సందర్భంగా మైదుకూరులో జరిగిన రైతు సేవా సమితి తొలి మహాసభలో జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన మైదుకూరు కి చెందిన ఏవీ రమణ ఉరఫ్ ఆవుల వెంకటరమణ, జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన కడపకు చెందిన రిటైర్డ్ ఇంజనీర్ కొవ్వూరు మస్తాన్ రావు ఎన్నిక కావడం జరిగింది. అవసరమైనప్పుడు రక్తదానం చేయడంలో ప్రాణం సైతం లెక్కచేయకుండా రక్తదానం చేసిన యువ రైతులు తిప్పిరెడ్డిపల్లెకు చెందిన కోటయ్య గారి గురు మోహన్ 20 సార్లు, కృష్ణాపురం గ్రామానికి చెందిన కర్థం సుబ్బారావు 7 సార్లు రక్తదానం చేసిన యువ రైతులకు సన్మానం చేయడం జరిగింది.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, GSTIN : 37AAJF15233N1ZY, TEL: 7672042522.VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 (FOUNDER -N.ARIF ALI )